జాతీయ తెలుగు దినపత్రిక

NIZAMABAD EDITION

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్ మంగళవారం 3 నవంబర్ 2026 సంపుటి : 16 సంచిక : 207 పేజీలు : 8 వెల : 1/-

RNI No. TELTEL/2010/35558

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 । సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 । చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.20 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి

Published from NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, విద్యాసంస్థల ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967

వర్షానికి తడిసిన ధాన్యం



నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 2 (ప్రజాజ్యోతి)


కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండల కేంద్రంలో సోమవారం సాయంత్రం అకస్మాత్తుగా వర్షం కురిసింది. దీంతో ఖాళీ స్థలాలు, మార్కెట్ కమిటీ ఆవరణలో రైతులు ఆరబోసిన వరి ధాన్యం వర్షానికి తడిసి ముద్దయింది. వరద నీటిలో వరి ధాన్యం కొట్టుకుపోయింది. కూలీలను ఏర్పాటు చేసుకుని తడిసిన ధాన్యాన్ని ఆరబోసుకుంటున్నారు. కామారెడ్డి జిల్లా మీర్జాపూర్ గ్రామ శివారులోని చెరువు కట్టపై నిర్వహిస్తున్న జూదం స్థావరంపై సోమవారం సాయంత్రం పోలీసులు దాడులు చేశారు. 8 మంది జూదరులను అరెస్టు చేసి రూ.44,450 నగదు, 8 సెల్ ఫోన్లు, 2 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నామని ఎస్సై సాయికృష్ణ తెలిపారు. ఎవరైనా జూదం ఆడుతున్నట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఎస్సై చెప్పారు.



రెస్టారెంట్లలో కృత్రిమ ఆహార రంగుల తనిఖీలు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 02 (ప్రజా జ్యోతి)

వినియోగం,అపరిశుభ్రతపై తనిఖీలు అనుమతిలేని కృత్రిమ రంగులు వినియోగిస్తే కఠిన చర్యలు ఆహార భద్రత అధికారి విక్రమ్ కామారెడ్డి జిల్లాలో ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన ఆహార పదార్థాలు అందించాలనే లక్ష్యంతో ఆహార భద్రతా శాఖ ఆధ్వర్యంలో సోమవారం రెస్టారెంట్లు, ఆహార విక్రయ కేంద్రాల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా కామారెడ్డి పట్టణంలోని అల్ సుభాన్ రెస్టారెంట్‌ను ఆహార భద్రత అధికారి విక్రమ్ తనిఖీ చేశారు. తనిఖీల సందర్భంగా చికెన్ కూరలు, వేయించిన అన్నం తదితర వంటకాల తయారీలో అనుమతిలేని కృత్రిమ ఆహార రంగులు వినియోగిస్తున్నట్లు గుర్తించారు. అంతేకాకుండా వంటశాల అపరిశుభ్రంగా ఉండటం, వ్యర్థాల నిర్వహణ సక్రమంగా లేకపోవడం, వంట సిబ్బంది తల కవర్లు, చేతి తొడుగులు, ఏప్రాన్లు ధరించకపోవడం వంటి లోపాలను గుర్తించారు. ఈ సందర్భంగా మానవ వినియోగానికి పనికిరాని సుమారు 15 కిలోల నిల్వ ఆహార పదార్థాలను అక్కడికక్కడే ధ్వంసం చేశారు. అనుమానిత ఆహార నమూనాలను సేకరించి పరీక్షల నిమిత్తం ప్రయోగశాలకు పంపించారు.



42 ఏళ్ల విద్యాబోధన సామాజిక సేవకు ఘన సన్మానం

నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త



నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 2 (ప్రజాజ్యోతి) : విద్యా బోధనలతో పాటు సామాజిక సేవలు అందించి ఉద్యోగ విరమణ పొందిన జిపిఎస్ కోట గల్లి శంకర్ భవన్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామచందర్ గైక్వాడ్ అభినందనీయుడని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త, నగర మేయర్ కూరగాయల ఉమారాణి కొనియాడారు. ఉద్యోగ విరమణ పొందిన ఆయనకు నవంబర్ ఒకటో తేదీన ఆదివారం పట్టణంలోని సాయి నగర్ లో ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, నగర మేయర్ కూరగాయల ఉమారాణి, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు గైని గంగారాం, సామాజిక కార్యకర్త బంగారు సాయిలు, ఎస్సీ, ఎస్టీ, ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శి తొంట సత్యనారాయణ, పెంట అంజయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ సూర్యదేవర దానయ్య ముఖ్యఅతిథిగా

ప్రజావాణిలో ప్రజల నుంచి 71 ఫిర్యాదులు

జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 02 (ప్రజా జ్యోతి)

ప్రజల సమస్యలను నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలి కామారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ప్రజల నుంచి 71 ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల వారీగా అధికారులకు అందజేస్తూ, ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి నిబంధనల ప్రకారం పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం జిల్లా అధికారులతో మాట్లాడుతూ, ప్రజావాణిలో అందిన ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి జాప్యం చేయకూడదని సూచించారు. ప్రతి అర్జీపై ప్రత్యేక దృష్టి సారించి, ఫిర్యాదుదారులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని, పరిష్కరించిన ఫిర్యాదుల వివరాలను సంబంధిత పోర్టల్‌లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు.



కమ్మర్‌పల్లిలో ఘనంగా శ్రీపాద రాజేంద్ర చారి స్మారక తెలంగాణ బ్యాడ్మింటన్ టోర్నమెంట్

కమ్మర్ పల్లి (ప్రజాజ్యోతి)నవంబర్ 02 : కమ్మర్ పల్లి బ్యాడ్మింటేన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీపాద రాజేంద్ర చారి స్మారక బ్యాడ్మింటన్ టోర్నమెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు లుక్క గంగాధర్ సభ అధ్యక్షత మంగళవారం నిర్వహించిన ముగింపు కార్యక్రమానికి గౌరవ బాల్కొండ శాసనసభ్యులు వేముల ప్రశాంత్ రెడ్డి గారు హాజరై ఫైనల్ మ్యాచ్ ను తిలకించి విజేతలకు బహుమతులను అందజేశారు

ఈ సందర్భంగా ప్రశాంత్ రెడ్డి గారు మాట్లాడుతూ క్రీడలు అనేటివి సంబంధాలను మెరుగుపరచుకోవడానికి ఆప్యాయత అనురాగాలకు కేంద్ర బిందువు ఈలాంటి టోర్నీలో జరుగుతుందని అన్నారు కే బి ఏ సభ్యులు సొంత నిధులతో ఈ ఇండోర్ స్టేడియం నిర్మాణం చేసుకోవడాన్ని చూస్తే ఈ సభ్యులకు క్రీడలపై ఎంత మమకారం ఉందో అర్థమవుతుంది అని ప్రశంసించారు రాజేంద్ర చారి మన మధ్యన భౌతికంగా లేకున్న వారి ఆలోచన విధానాలు ఆశయాలను కేబీఏ నిర్వహించడం నిజంగా అభినందనీయమని తెలిపారు కమ్మర్పల్లి మండలం ఏ ప్పటి నుండో స్పోర్ట్స్ కు పుట్టినిల్లని తెలంగాణ స్థాయి బ్యాడ్మింటన్ టోర్నీ నిర్వహించడం



అభినందన నియం అన్నారు కమ్మర్ పల్లి మండలంలో మినీ స్టేడియం నిర్మాణం చేయడం ఇక్కడ క్రీడాకారులను ప్రోత్సహించడమే అని అలాగే దానికి సిసి రోడ్డు నిర్మాణం మరియు ప్రహరి గోడ నిర్మాణం విడుదలవారీగా చేపడతామని అన్నారు మొదటి విజేతకు కరీంనగర్ జిల్లా చెందిన డబుల్స్ లో హరీష్. మురళీధర్ కు 8000 నగదు తొ పాటు ట్రోపిని కైవసం చేసుకున్నారు అలాగే రెండవ విజేతకు కమ్మర్ పల్లి బ్యాడ్మింటన్ అసోసియేషన్ కి చెందిన సభ్యులు పెంట కిషన్. ఎలేటి మోహన్ రెడ్డి 5000 నగదుతో ట్రోఫీని అందజేశారు మూడవ విజేతకు బైంసా కు చెందిన నవీన్. సాయి లకు 3000 రూపాయలు నగదు తో పాటు ట్రోపిని అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కొత్తపల్లి హారిక, ఉప సర్పంచ్ అశోక్, వీడిసి అధ్యక్షుడు మల్యాల సుభాష్ గౌడ్, క్లబ్ సలహాదారులు అహ్మద్ హుస్సేన్, పెంట కిషన్ కార్యదర్శి చిలివేరి పవన్ కుమార్ సభ్యులు ఉపాధ్యక్షులు భోగ శ్యామ్ కోశాధికారి చిలువెరి ప్రసాద్, చింత ప్రదీప్, ఆకుల బాలకృష్ణ, జోగ గంగాధర్, సుంకట రమేష్, సురంగి చంద్రశేఖర్, కొమ్ముల శ్రీను, నాగరాజ్, శ్రీపాద రాహుల్ మరియు వివిధ జిల్లా నుంచి వచ్చిన క్రీడాకారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

నీటి పొదుపుతోనే భవిష్యత్తుకు భరోసా



ఇందల్వాయి ప్రజా జ్యోతి నవంబర్. 2 ధర్పల్లిలో కళాజాత బృందం ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన ధర్పల్లి మండల కేంద్రంలో కలెక్టర్ ఆదేశాల మేరకు ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు, అరితడి పంటల సాగు వైపు రైతులను ప్రోత్సహించడంతో పాటు నీటి సంరక్షణపై కళాజాత బృందం ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కళాజాత బృందం సభ్యులు తమ ప్రదర్శనల ద్వారా నీటిని పొదుపుగా వినియోగించాలని, ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని ప్రజలకు వివరించారు. భూగర్భ జలాలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని పంటల సాగులో మార్పులు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ సూచనలు, నిర్ణయాలకు అనుగుణంగా రైతులు పంటల ఎంపిక చేసుకోవాలని, నీటి వినియోగం అధికంగా ఉండే వరి సాగుకు బదులుగా అరితడి పంటల సాగుపై దృష్టి సారించాలని కళాజాత బృందం సభ్యులు తమ ప్రదర్శనల ద్వారా అవగాహన కల్పించారు.

క్రాంతి సాయి ఆధ్వర్యంలో డప్పు రాజు రాంపూర్ సాయి , తొగరి నరసయ్య ప్రశాంత్ పోశెట్టి సతీష్. రాజేందర్ రవి నాయక్ రషీద్ మనోజ మీనా సవిత సమత తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు నీటి సంరక్షణ ఆవశ్యకతను వివరించారు. భవిష్యత్తు తరాలకు నీటి కొరత లేకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ ఇప్పటి నుంచే నీటి పొదుపును అలవాటు చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు.

దళిత రైతుల పొలాలకు దారి మూసివేత.. ప్రజావాణిలో ఫిర్యాదు



ఇందల్వాయి(ప్రజా జ్యోతి) నవంబర్: 2ఇందల్వాయి గ్రామానికి చెందిన దళిత రైతులు సాగు చేసుకుంటున్న వ్యవసాయ భూములకు వెళ్లే రహదారిని కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు, పెత్తందారులు మూసివేశారని రైతులు ఆరోపించారు. దీంతో తమ పొలాలకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమస్యపై సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ఎంపీ ఓ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. గతంలోనే ఉపాధి హామీ పథకం (వీబీజీ రామ్ జీ) ద్వారా సుమారు రెండేళ్ల క్రితం ఈ దారిని ఏర్పాటు చేసినప్పటికీ, ప్రస్తుతం కొందరు దారిని మూసివేసి ఆక్రమించుకున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.రైతుల వ్యవసాయ భూములకు వెళ్లేందుకు ఉన్న దారిని తిరిగి అందుబాటులోకి తీసుకురావాలని, దారిని మూసివేసి ఆక్రమణలకు పాల్పడిన వారిపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.దీనిపై ఎంపీ ఓ శ్రీనివాస్ స్పందిస్తూ సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి తగిన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గట్టు ఖరాడి, చల్లా భూమన్న, కర్రెమొల్ల నడిపి అన్న, సదర్ పెద్దమనిషి సత్యం, తుమ్మల గంగాధర్, జగ్గా రాములు, పాశం చిన్న నర్సింలు తదితరులు పాల్గొన్నారు.


ముప్కాల్ సర్పంచ్, కార్యదర్శికి షోకాజ్ నోటీసులు జారీ

గ్రామపంచాయతీలో అవినీతి ఆరోపణలపై జిల్లా అధికారుల చర్యలు

ముప్కాల్, ప్రజాజోతి నవంబర్ 2 ముప్కాల్ గ్రామపంచాయతీలో గత కొంతకాలంగా చోటుచేసుకుంటున్న అవినీతి ఆరోపణలపై జిల్లా ఉన్నతాధికారులు స్పందించారు. ఈ నేపథ్యంలో ముప్కాల్ సర్పంచ్ కొమ్ముల సాయవ్వ, ఆమె భర్త కొమ్ముల శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి దివ్య, ఎంపీడబ్ల్యూ సిబ్బంది రాజారెడ్డి, గతంలో ముప్కాల్‌లో పనిచేసి బదిలీపై వెళ్లిన అప్పటి కార్యదర్శి మల్లేష్ యాదవ్‌లకు సోమవారం షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు విశ్వసనీయ సమాచారం. గ్రామపంచాయతీ కార్యాలయంలో జరుగుతున్నాయని ఆరోపణలు ఎదుర్కొంటున్న అవకతవకలపై గ్రామస్తులు పలుమార్లు జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి డీపీవో, డివిజనల్ పంచాయతీ అధికారి డీఎల్పీవో లకు ఫిర్యాదులు అందజేశారు. ఈ ఫిర్యాదుల నేపథ్యంలో జిల్లా అధికారులు విచారణ చేపట్టి సంబంధిత వ్యక్తులకు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు తెలిసింది.

రిసోనెన్స్ కోచింగ్ సెంటర్ తక్షణమే సీజ్ చేయాలి

నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 2 (ప్రజాజ్యోతి) : ఎలాంటి అనుమతులు లేకుండా జూనియర్ కాలేజీల పేరుతో 2027-28?విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే అడ్మిషన్ ప్రక్రియ టాలెంట్ టెస్టులు నిర్వహిస్తున్న రీజోనెన్స్ యాజమాన్యంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం ప్రజావాణిలో టీఎస్ఏ జిల్లా ప్రధాన కార్యదర్శి జ్వాలా డిఈవోకు ఫిర్యాదు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రిసోనెన్స్ కోచింగ్ సెంటర్ పేరు తో సుభాష్ నగర్ లోని ఒక భవనం లో నడుపుతున్నారని, రిసోనెన్స్ కోచింగ్ సెంటర్ కు నిజామాబాద్ డిఈవో ఎలాంటి అనుమతి ఇవ్వలేదని



చెప్పారని అన్నారు. కావున తక్షణమే అనుమతి లేకుండా ఐఐటి, జేఈఈ, నీట్ కోచింగ్ సెంటర్ పేరు తో నడుస్తున్నా రీసోనేన్స్ ఆ రూమ్ ని సీజ్ చేయాలని అదేవిధంగా అనుమతులు లేకుండా కోచింగ్ సెంటర్లు నడపకూడదని అలాంటి వారిపై ఖచ్చితంగా చర్యలు తీసుకోవాలని డిఈవో కి ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగానే కేవలం ఫీజుల కోసం తప్పుడు ప్రచారాలు చేస్తూ అనుమతులు లేకుండా మోసం చేయడం దారుణమని పరిషన్ లేకుండా జూనియర్ కాలేజీ అడ్మిషన్లు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిఐఈవోకి కూడా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇద్దరికి ఒకరోజు జైలు శిక్ష





ఇందల్వాయి. (ప్రజా జ్యోతి) నవంబర్. 2 ఇందల్వాయి: మద్యం సేవించి వాహనాలు నడిపిన ఇద్దరికి స్పెషల్ ఎక్సైజ్ కోర్టు న్యాయమూర్తి బాలరాజ్ ఒకరోజు జైలు శిక్ష విధించినట్లు ఇందల్వాయి ఎస్ఐ బి. సుమలత తెలిపారు.గత వారం రోజుల క్రితం ఇందల్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో ఇద్దరు వ్యక్తులు పట్టుబడ్డారు. వారిలో సిరికొండ మండలానికి చెందిన రాముడు గ్రామ వాసి సురేష్ (48), గన్నారం గ్రామానికి చెందిన బోయ శ్రీనివాస్ (50) ఉన్నారు. వీరిని కోర్టులో హాజరుపరచగా, విచారణ అనంతరం న్యాయమూర్తి బాలరాజ్ ఒక్కొక్కరికి ఒకరోజు జైలు శిక్ష విధించారు.ఈ సందర్భంగా ఎస్ఐ సుమలత మాట్లాడుతూ.. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడపకూడదని పోలీసుల ఆధ్వర్యంలో పలుమార్లు అవగాహన కార్యక్రమాలు నిర్వహించినప్పటికీ కొందరు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఇకపై మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా గంజాయి, గుడుంబా వంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎస్ఐ పేర్కొన్నారు.

జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో సత్యశోధక్ విద్యార్థినికి కాంస్య పతకం

తెలంగాణ జట్టు తరఫున ప్రాతినిధ్యం వహించి ప్రతిభ చాటిన అగ్యారం యుగేశ్వరి

సిరికొండ ప్రజా జ్యోతి సిరికొండ మండల కేంద్రంలోనిసత్యశోధక్ పాఠశాలకు చెందిన విద్యార్థిని అగ్యారం యుగేశ్వరి జాతీయ స్థాయి మినీ సబ్ జూనియర్ అండర్-13 సాఫ్ట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో తెలంగాణ జట్టు తరఫున ప్రాతినిధ్యం వహించి కాంస్య పతకం సాధించింది. మహారాష్ట్రలోని కోపర్‌గావ్‌లో గల సంజీవని యూనివర్సిటీలో ఈ నెల 28 నుంచి 31 వరకు నిర్వహించిన జాతీయ స్థాయి పోటీల్లో తెలంగాణ జట్టు తరఫున పాల్గొని తన క్రీడా ప్రతిభను చాటుకుంది.రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన యుగేశ్వరి, జాతీయ వేదికపై కూడా అద్భుత ప్రదర్శనతో పతకాన్ని సాధించడం పాఠశాలకు, నిజామాబాద్ జిల్లాకు గర్వకారణంగా నిలిచింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థిని యుగేశ్వరిని జాతీయ స్థాయిలో కాంస్య పతకం సాధించడం ఆమె కృషి, పట్టుదల, క్రీడా నైపుణ్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించేలా పాఠశాల నిరంతరం ప్రోత్సహిస్తుందని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి ఈ ప్రాంతానికి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.



కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన బంజారా సేవా సమితి ఉపాధ్యక్షులు అనిల్ నాయక్

ఇందల్వాయి(ప్రజా జ్యోతి) నవంబర్. 2 ఇందల్వాయి: బంజారా సేవా సమితి మండల ఉపాధ్యక్షుడు లొడియా అనిల్ నాయక్ మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా అనిల్ నాయక్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రజల్లో సంతోషం, ప్రోత్సాహం ఉండేవని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులు అనేక సమస్యలతో ఆవేదన చెందుతున్నారని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకురావడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం కేటీఆర్ స్పందిస్తూ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజల్లో ఉంటూ పార్టీ కోసం పనిచేయాలని సూచించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జై బీఆర్ఎస్.. జై బీఆర్ఎస్ అంటూ నినాదాలు చేశారు.



గౌరారం, లింగాపూర్, జీకే తండా గ్రామాల్లో భూ రీసర్వే





ఇందల్వాయి (ప్రజా జ్యోతి) నవంబర్. 2 ఇందల్వాయి మండలంలోని గౌరారం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న గౌరారం, లింగాపూర్, జీకే తండా గ్రామాలకు సంబంధించి భూ రీసర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏడీ శ్రీనివాసులు, తహసీల్దార్ జి. బాలయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా అధికారులు మూడు గ్రామాల ప్రజలతో మాట్లాడి భూ రీసర్వే వివరాలను తెలియజేశారు. తహసీల్దార్ బాలయ్య మాట్లాడుతూ, ఇప్పటికే పట్టాలు పొందిన వారి భూములతో పాటు ఇప్పటివరకు పట్టాలు రాని వారి భూములను కూడా రీసర్వే చేయించి, అందుబాటులో ఉన్న ఆధారాలను పరిశీలించి అర్హులకు భూములకు సంబంధించిన వివరాలు, పట్టాలు అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎవరికైనా పట్టాలు రాకపోతే ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వారి వద్ద ఉన్న ఆధారాల ప్రకారం భూములను సర్వే చేసి వివరాలు నమోదు చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గౌరారం గ్రామ సర్పంచ్ గోపి హేమలత, జీకే తండా సర్పంచ్ శిరీష మహిపాల్, జీకే తండా ఉపసర్పంచ్, గౌరారం ఉపసర్పంచ్, మూడు గ్రామాలకు చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఎంపీడీఓ కు వినతి పత్రం



మోర్తాడ్,2నవంబర్(ప్రజాజ్యోతి):ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజ్ కులాన్ని బి.సి -డి నుంచి బి.సి-ఎ జాబితాలో చేర్చాలనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని డిమాండ్,బి.సి-ఎ జాబితాలో 57కులాలపై ప్రతిపాదన ప్రభావం వల్ల విద్యా, ఉద్యోగ, సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో 7% తగ్గపో యి,రిజర్వేషన్ సౌకర్యం కొల్పోతారు, కావున ఇట్టి ప్రభుత్వ ప్రతిపాదనను తక్షణమే వెనక్కి తీసుకోవాలని లేనియెడల బి.సి-ఎ జాబితాలోని57 కులాల హక్కుల పరిరక్షణ కోసం, తీవ్రంగా ఐక్యపోరాటం చేస్తామని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో గంగపుత్ర చైతన్య సమితి రాష్ట్ర సలహాదారులు ఉట్నూర్ బాలయ్య, నిజామాబాద్ జిల్లా గంగపుత్ర చైతన్య సమితి అధ్యక్షుడు పల్లికొండ నర్సయ్య, మోర్తాడ్ మండల గంగపుత్ర సంఘం కమిటీ సభ్యులు మగ్గిడి శంకర్ ,ఎర్ర దేవేందర్, ఉట్నూర్ నర్సయ్య,భోజన్న, చిన్న గంగారాం, మురళి, తులసీదాసు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

అక్షయ్ కుమార్ జ్ఞాపకార్థం విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ



కమ్మర్‌పల్లి (ప్రజాజ్యోతి) నవంబర్ - 02 : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కమ్మర్‌పల్లిలో ఈర్నాల గంగాధర్ తన కుమారుడు స్వర్గీయ ఈర్నాల అక్షయ్ కుమార్ జ్ఞాపకార్థం రూ. 20 వేల విలువైన క్రీడా దుస్తులను సోమవారం విద్యార్థులకు అందజేశారు. ఈ విషయాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పసుపుల సాయన్న తెలిపారు.నేటి నుంచి ప్రారంభం అయిన మండల స్థాయి క్రీడా పోటీల్లో విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని క్రీడా దుస్తుల దాత ఈర్నాల గంగాధర్, సర్పంచ్ హారిక విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ కొత్తపల్లి అశోక్, వీవీడీసీ చైర్మన్ మల్యాల సుభాష్ గౌడ్, బద్దం రాజేశ్వర్, నూకల బుచ్చి మల్లయ్య, సామ కిషన్, సామ కపిల్, పీడీ వేముల నాగభూషణం, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

బెస్ట్ అవైలబుల్ స్కీంలో ప్రైవేటు విద్యాసంస్థల అక్రమ వసూళ్లపై చర్యలు తీసుకోవాలి

నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 2 (ప్రజాజ్యోతి) : నిజామాబాద్ జిల్లాలో బెస్ట్ అవైలబుల్ స్కీం అమలులో జరుగుతున్న అక్రమాలు, ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్న విషయంపై ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ సురేష్?కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పీడీఎస్ యూ?నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు కర్క గణేష్, ప్రధాన కార్యదర్శి ఎల్. అనిల్ కుమార్ లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ప్రైవేటు విద్యాసంస్థల్లో వసతితో కూడిన నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో బెస్ట్ అవైలబుల్ స్కీంను ప్రవేశపెట్టిందని, అయితే ఈ పథకం యొక్క ప్రధాన లక్ష్యాన్ని కొన్ని ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు తుంగలో తొక్కుతున్నాయని విమర్శించారు. 2020-21 విద్యాసంవత్సరం నుంచి ప్రస్తుత విద్యాసంవత్సరం వరకు ప్రభుత్వం సంబంధిత శాఖల ద్వారా ప్రైవేటు విద్యాసంస్థలకు విద్యార్థుల ఫీజుల నిధులను విడుదల చేసినప్పటికీ, తమకు ప్రభుత్వం నుంచి నిధులు అందలేదని చెప్పి విద్యార్థుల తల్లిదండ్రుల వద్ద ప్రతి సంవత్సరం అదనంగా ఫీజులు వసూలు చేశారని తెలిపారు. ప్రభుత్వం నుంచి నిధులు వచ్చిన తర్వాత తల్లిదండ్రులు చెల్లించిన డబ్బులను తిరిగి ఇస్తామని హామీ ఇచ్చి, ప్రస్తుతం



ఆ డబ్బులను తిరిగి ఇవ్వకుండా యాజమాన్యాలు కాలయాపన చేస్తున్నాయని ఆరోపించారు. ముఖ్యంగా నిజామాబాద్ నగరంలోని విజ్ఞాన్ హైస్కూల్ యాజమాన్యం బెస్ట్ అవైలబుల్ స్కీంలో చదువుతున్న అనేకమంది విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి గత నాలుగు సంవత్సరాలుగా ఒక్కో విద్యార్థికి సుమారు రూ. 30 వేల నుంచి రూ.32 వేల వరకు అదనంగా వసూలు చేసిందని, ప్రభుత్వం నుంచి ఫీజుల నిధులు యాజమాన్యం ఖాతాలో జమ అయినప్పటికీ తల్లిదండ్రులకు డబ్బులు తిరిగి ఇవ్వడం లేదని పేర్కొన్నారు.అదేవిధంగా బెస్ట్ అవైలబుల్ స్కీంలో చదువుతున్న విద్యార్థులకు హాస్టళ్లలో సరైన వసతులు కల్పించకుండా, నాణ్యమైన భోజనం అందించకుండా కొన్ని విద్యాసంస్థలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయన్నారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య, వసతి కల్పించాల్సిన పథకాన్ని ప్రైవేటు యాజమాన్యాలు ఆదాయ వనరుగా మార్చుకోవడం దుర్మార్గమని విమర్శించారు.జిల్లా అధికారులు వెంటనే స్పందించి బెస్ట్ అవైలబుల్ స్కీం అమలవుతున్న అన్ని విద్యాసంస్థల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, హాస్టల్ వసతులు, భోజన నాణ్యతను పరిశీలించి విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. తల్లిదండ్రుల నుంచి అక్రమంగా వసూలు చేసిన అదనపు ఫీజులను వెంటనే తిరిగి ఇప్పించాలని, ప్రభుత్వ నిధుల వినియోగంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నాసిర్,సహాయ కార్యదర్శి వినోద్ కుమార్ పాల్గొన్నారు.

పోలీసు ప్రజావాణికి 37 ఫిర్యాదులు



నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 2 (ప్రజాజ్యోతి) : నిజామాబాదు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. పోలీసు ప్రజావాణి కార్యక్రమానికి 37 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారులు నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ ల ఎస్.ఐ, సిఐలకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని, పరిష్కారానికి సూచనలు చేశారు. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకునేలా పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని సీపీ తెలిపారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నామని తెలియజేశారు.

42 ఏళ్ల విద్యాబోధన సామాజిక సేవకు ఘన సన్మానం

నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త

నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 2 (ప్రజాజ్యోతి) : విద్యా బోధనలతో పాటు సామాజిక సేవలు అందించి ఉద్యోగ విరమణ పొందిన జిపిఎస్ కోట గల్లి శంకర్ భవన్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామచందర్ గైక్వాడ్ అభినందనీయుడని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త, నగర మేయర్ కూరగాయల ఉమారాణి కొనియాడారు. ఉద్యోగ విరమణ పొందిన ఆయనకు నవంబర్ ఒకటో తేదీన ఆదివారం పట్టణంలోని సాయి నగర్ లో ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, నగర మేయర్ కూరగాయల ఉమారాణి, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు గైని గంగారాం, సామాజిక కార్యకర్త బంగారు సాయిలు, ఎస్సీ, ఎస్టీ, ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శి తొంట సత్యనారాయణ, పెంట అంజయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ సూర్యదేవర దానయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్ పాల్ మాట్లాడుతూ 1985లో ఉపాధ్యాయుడిగా జీవితం ప్రారంభించిన రామచందర్ గైడ్



ప్రధానోపాధ్యాయుడి స్థాయికి చేరి 42?సంవత్సరాల పాటు విద్యారంగానికి సేవలందించి ఎంతోమంది విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దడం గొప్ప విషయమని అన్నారు. తాను పనిచేసిన ప్రతిచోట విద్యార్థుల నమోదు ఇక్కడపై ప్రత్యేక దృష్టి పెట్టి బచ్పన్ బచావో ఉద్యమం ద్వారా బడి ఈడు పిల్లలను గుర్తించి బడిలో చేర్పించి వారికి విద్యా బోధన అందించడంలో ఎనలేని కృషి చేయడం ఉపాధ్యాయ వృత్తికి గౌరవం తెచ్చి పెట్టారని అన్నారు. ఆయన పని చేసిన ప్రతి చోట విద్యార్థులు తల్లిదండ్రుల మన్ననలు పొందారని ఉపాధ్యాయ వృత్తిలో రాకముందు జర్నలిస్టుగా పనిచేసే సమాజం పట్ల లోతైన అధ్యయనం చేసిన వ్యక్తి అని పేద బడుగు వర్గాల పిల్లల విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేసిన ఉత్తమ ఉపాధ్యాయుడని కొనియాడారు. మేయర్ కూరగాయలు ఉమారాణి మాట్లాడుతూ విద్య బోధనతో పాటు సామాజిక సేవలు అందించే వ్యక్తులు అరుదుగా ఉంటారని అందరినీ కలుపుకునిపోయి నాణ్యమైన విద్యను అందించడం ప్రశంసనీయమని అన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో సంతోషంగా ఉంటూ ప్రశాంతమైన జీవితాన్ని గడపాలని మేయర్ అకాంక్షించారు. అంతకుముందు ఉద్యోగ విరమణ పొందుతున్న రామచందర్ గైక్వాడ్ దంపతులను ఎమ్మెల్యే మేయర్ తో పాటు వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, పూర్వ విద్యార్థులు, వివిధ పాఠశాలలో తనతో పని చేసిన ఉపాధ్యాయ బృందం, దళిత కళ్యాణ్ సమితి, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఘనంగా సన్మానించారు.

ప్రైమరీ హెల్త్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని కార్పొరేటర్ ఎర్రం సుధీర్ కు మహిళల వినతి



నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 2 (ప్రజాజ్యోతి) : నిజామాబాద్ నగరంలోని 35వ డివిజన్ లో ప్రైమరీ హెల్త్ సెంటర్ భవనాన్ని ఏర్పాటు చేయాలని కార్పొరేటర్ ఎర్రం సుధీర్ కు మహిళలు వినతి పత్రాన్ని అందజేశారు. సోమవారం డివిజన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో హమాల్ వాడి, నాందే వ్ వాడ, సుభాష్ నగర్ ప్రాంతానికి సంబంధించిన మహిళలు ఆహ్వానించి మూడు డివిజన్ల పేద ప్రజల సౌకర్యార్థం కోసం హమాల్వాడి చౌరస్తాలో ప్రైమరీ హెల్త్ సెంటర్, మహిళా భవనం నిర్మించాలని వినతి పత్రం అందజేశారు. త్వరలో అధికారులతో మాట్లాడి మంజూరు చేయించి పనులు ప్రారంభిస్తానని కార్పొరేటర్ సుధీర్ హామీ ఇచ్చారు. దీంతో మహిళలు సంతోషం వ్యక్తం చేశారు.

విద్యుత్ సౌకర్యం కల్పించిన కలెక్టర్‌కు కృతజ్ఞతలు



ప్రజాజ్యోతి, ఏర్గట్ల, నవంబర్ 02: మండలంలోని బట్టాపూర్ గ్రామ స్మశానవాటికకు విద్యుత్ లైన్, విద్యుత్ స్తంభాలు మంజూరు చేసిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠికి గ్రామ సర్పంచ్ భూషవేణి ప్రవీణ్ యాదవ్, ఉపసర్పంచ్ మూడ్ దయానంద్, వార్డు సభ్యులు సోమవారం కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామ శివారులో ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్మశానవాటికలో విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో పాటు నీటి సమస్య కూడా ఉండేదన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం పలుమార్లు జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో వినతిపత్రాలు సమర్పించినట్లు తెలిపారు. స్పందించిన కలెక్టర్ సంబంధిత జిల్లా, మండల అధికారులను క్షేత్రస్థాయిలో పరిశీలనకు పంపించి, స్మశానవాటికకు విద్యుత్ లైన్, పోల్స్ మంజూరు చేయించారని పేర్కొన్నారు. గ్రామ సమస్యపై స్పందించి సౌకర్యం కల్పించిన కలెక్టర్‌తో పాటు సంబంధిత అధికారులకు సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, యువకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

మండల వార్డు సభ్యుల ఫోరం అధ్యక్షునిగా సయ్యద్ ఇస్మాయిల్.

పాల్గొన్న రాష్ట్ర ఉప సర్పంచ్ ల ఫోరమ్ ఉపాధ్యక్షులు.

ఏకార్ పాషా.

రెంజల్, నవంబర్ 02(ప్రజాజ్యోతి):. రెంజల్ మండలంలోని సాటాపూర్ గ్రామంలో గల సుల్తాన్ ఫామ్ లో రెంజల్ మండలంలోని అన్ని గ్రామాల ఉపసర్పంచ్ లందరూ కలిసి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా సయ్యద్ ఇస్మాయిల్ ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా ధర్మన్న, రమేష్,నవీన్



లు ప్రధాన కార్యదర్శిగా శ్రీకాంత్, సంయుక్త ప్రధాన కార్యదర్శి గా కుద్దుస్ లు నియామకం ఐయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపసర్పంచ్ ల ఫోరం ఉపాధ్యక్షులు ఏకార్ పాషా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప సర్పంచ్లకు కనీస గౌరవ వేతనం 5000 ఇవ్వాలని అలాగే వార్డ్ మెంబర్లకు కనీస గౌరవ వేతనం 3000 ఇవ్వాలని మరియు శిలాఫలపై ఉపసర్పంచ్ పేర్లు వేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెంజల్ మండలం ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు చరణ్ సింగ్ వార్డ్ మెంబర్లు సద్దాం మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించిన వార్డ్ మెంబర్లు పాల్గొన్నారు.

నీటి పొదుపుతోనే భవిష్యత్తుకు భరోసా

ఇందల్వాయి ప్రజా జ్యోతి నవంబర్. 2 ధర్పల్లిలో కళాజాత బృందం ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహనధర్పల్లి మండల కేంద్రంలో కలెక్టర్ ఆదేశాల మేరకు ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు, అరితడి పంటల సాగు వైపు రైతులను ప్రోత్సహించడంతో పాటు నీటి సంరక్షణపై కళాజాత బృందం ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాజాత బృందం సభ్యులు తమ ప్రదర్శనల ద్వారా నీటిని పొదుపుగా వినియోగించాలని, ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని ప్రజలకు వివరించారు. భూగర్భ జలాలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని పంటల సాగులో మార్పులు చేసుకోవాలని సూచించారు.ప్రభుత్వ సూచనలు, నిర్ణయాలకు అనుగుణంగా రైతులు పంటల ఎంపిక చేసుకోవాలని, నీటి వినియోగం అధికంగా ఉండే వరి సాగుకు బదులుగా అరితడి పంటల సాగుపై దృష్టి సారించాలని కళాజాత బృందం సభ్యులు తమ ప్రదర్శనల ద్వారా అవగాహన కల్పించారు. క్రాంతి సాయి ఆధ్వర్యంలో దప్పు రాజు రాంపూర్ సాయి , తొగరి నరసయ్య ప్రశాంత్ పోశెట్టి సతీష్. రాజేందర్ రవి నాయక్ రషీద్ మనోజ మీనా సవిత సమత తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు నీటి సంరక్షణ ఆవశ్యకతను వివరించారు. భవిష్యత్తు తరాలకు నీటి కొరత లేకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ ఇప్పటి నుంచే నీటి పొదుపును అలవాటు చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు.

మాజీ ఎంపీటీసీ కుటుంబానికి ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి పరామర్శ

ప్రజాజ్యోతి,ఏర్గట్ల: మండలంలోని గుమ్మిర్యాల్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యుడు ముక్కెర గంగా భూమన్న ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో, ఆయన కుటుంబ సభ్యులను మాజీ మంత్రి, బాల్కొండ శాసనసభ్యుడు వేముల ప్రశాంత్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు.తెలంగాణ ఉద్యమ కాలం నుంచి పార్టీ అభివృద్ధికి గంగా భూమన్న అందించిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజా పూర్ణానందం, తాజా మాజీ జెడ్పీటీసీ సభ్యుడు గుల్లే రాజేశ్వర్, ఏర్గట్ల సర్పంచ్ ఉపేందర్, తాజా మాజీ ఎంపీటీసీ మధుసూదన్,





గుమ్మిర్యాల్ నాయకులు సుభాష్ రెడ్డి, రాజ రెడ్డి,దేవన్న, మండల నాయకులు సున్నపు అంజయ్య, మండల బీసీ నాయకులు వడ్ల గంగాధర్ మోహన్, కొలిప్యాక శ్రీనివాస్, ఏర్గట్ల సహకార సంఘం అధ్యక్షుడు బర్మా నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇందల్వాయిలో లైబ్రరీ ఏర్పాటు చేయాలి



ఇందల్వాయి (ప్రజా జ్యోతి) నవంబర్. 2 ఇందల్వాయి గ్రామ పెద్ద చెరువులో నీరు పుష్కలంగా ఉన్నప్పటికీ. కాలువలు లేక. నాలుగైదు ఇ స ల భూమి ఉన్నవారు. రైతులు నష్టపోతూ తమ యొక్క భూములను అమ్ముకుంటున్నారు అదే సిసి తో కాలువల మరమ్మతు చేస్తే రైతులు భూములు అమ్ముకునే పరిస్థితి ఉండదు అని. అలాగే బోర్లు వేసుకుని స్తోమత చిన్న రైతులకు లేదు కాలువలు మంజూరు చేయాలని అని. మరియు గ్రామంలో లైబ్రరీ లేక యువత తీవ్ర ఇబ్బందులకు గురవుతుందని. అలాగే చెరువు నుండి బుంగలు పడి నీరు వృధా పోతుందని చెరువు నుండి వృధా పోయే నీరును అరికట్టాలని ఇట్టి విషయములో విషయంలో అధికారులు చొరవ చూపి కాలువ మరమ్మతులు లైబ్రరీ వృధా నీరు అన్నిటిపై తగు చర్యలు తీసుకోవాలని ఎరకల ప్రసాద్ అలాగే గ్రామస్తులు ఆరోపించారు.

కేజీవీబీ పాఠశాలలో డే వాచ్ మెన్ పోస్ట్ కు దరఖాస్తుల ఆహ్వానం

సిరికొండ, ప్రజా జ్యోతి సిరికొండ మండలంలోని పెద్దవాల్గొట్ కేజీబీవీ గాంధీ బాలిక విద్యాలయం లో డే వాచ్ మెన్ మహిళా పోస్ట్ కు భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రత్యేక అధికారి షేక్ ఫర్వీన్ తెలిపారు ఈనెల 3 వతేది నుంచి 8 తేదీ వరకు ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తులను పాఠశాలలోని సమర్పించాలని సూచించారు దరఖాస్తు తో పాటు ఆధార్ కార్డు తీసుకుని పాఠశాలలు సంప్రదించాలని తెలిపారు ఎంపికైన అభ్యర్థులు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం5:30 గంటల వరకు విధులు నిర్వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు ఈ పోస్ట్ కు నెలకు రు 9750, వేతనం చెల్లించనున్నట్లు వెల్లడించారు

భారీ వర్షం.. కొట్టుకుపోయిన ధాన్యం!

కళ్లముందే నీటిపాలైన కష్టార్జితం..

ధాన్యం కాపాడుకునేందుకు రైతుల ఆరాటం





బీర్కూర్, నవంబర్ 2 (ప్రజాజ్యోతి):అకాలంగా కురిసిన భారీ వర్షం అన్నదాతలకు తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. ఆరబెట్టిన ధాన్యం వర్షపు నీటిలో కొట్టుకుపోవడంతో రైతులు కంటతడి పెట్టారు. చేతికొచ్చిన పంటను అమ్ముకునే సమయంలో ఊహించని వర్షం కురవడంతో రైతులకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. సోమవారం మధ్యాహ్నం బీర్కూర్‌తో పాటు పరిసర ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షం రైతుల ఆశలను నీటిపాలు చేసింది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని బాన్సువాడ, బోధన్ నియోజకవర్గాల్లో నిజాంసాగర్ ప్రాజెక్టు నీటి ఆధారంగా ఈ వానకాలం సీజన్‌లో పెద్ద ఎత్తున వరి సాగు చేపట్టారు. పంట దిగుబడులు ఆశాజనకంగా ఉండటంతో రైతులు సంతోషంగా ఉన్నారు. సుమారు పక్షం రోజులుగా వరి కోతలు ప్రారంభమయ్యాయి. మరోవైపు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినప్పటికీ, ప్రైవేట్ వ్యాపారులు అధిక ధరలు చెల్లిస్తుండటంతో పలువురు రైతులు పచ్చి ధాన్యాన్ని వారికి విక్రయిస్తున్నారు. మరికొందరు రైతులు ధాన్యాన్ని ఆరబెట్టి అమ్ముకునేందుకు సిద్ధమవుతున్నారు. ఈ క్రమంలో సోమవారం మధ్యాహ్నం ఒక్కసారిగా భారీ వర్షం కురవడంతో రైతులు దిక్కుతోచని పరిస్థితిని ఎదుర్కొన్నారు. అప్పటికే ధాన్యం ఆరబెట్టిన రైతులు వర్షం నుంచి కాపాడుకునేందుకు అప్రమత్తమై ధాన్యాన్ని కుప్పలుగా చేసేందుకు ప్రయత్నించారు. అయితే వర్షం తీవ్రత ఎక్కువగా ఉండటంతో కొంత ధాన్యం వర్షపు నీటిలో కొట్టుకుపోయింది. కొంతమంది రైతులు నీటిలో కొట్టుకుపోతున్న ధాన్యాన్ని చేతులతో ఏరివేసి ఒకచోట కుప్పగా చేర్చేందుకు ప్రయత్నించారు. బీర్కూర్, తిమ్మాపూర్, కిష్టాపూర్, సర్సుల్లాబాద్, బైరాపూర్ తదితర ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షం అన్నదాతలకు తీవ్ర నష్టాన్ని కలిగించింది. ఆరబెట్టిన ధాన్యం వర్షానికి తడిసిపోవడంతో పాటు కొంత మేర కొట్టుకుపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంచి దిగుబడులు రావడంతో పంట అమ్ముకుని లాభాలు పొందాలనే ఆశతో ఉన్న రైతులకు అకాల వర్షం తీవ్ర నిరాశను మిగిల్చింది. కష్టపడి పండించిన పంట కళ్లముందే వర్షపు నీటిలో కొట్టుకుపోవడంతో అన్నదాతలు కన్నీటి పర్యంతమయ్యారు. పంట దిగుబడులపై ఆనందంగా ఉన్న రైతులకు సోమవారం కురిసిన భారీ వర్షం తీరని నష్టాన్ని మిగిల్చింది.

నిలోఫర్‌లో నాటు బాంబు పేలుడు బాధిత చిన్నారులకు పోచారం పరామర్శ





మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచన.. కుటుంబ సభ్యులకు భరోసా

బాన్సువాడ, నవంబర్ 2 (ప్రజాజ్యోతి): బాన్సువాడ మండలం తాడ్కోల్ గ్రామ శివారులోని ఎర్రమన్ను కుచ్చ ప్రాంతంలో ఆదివారం పందుల వేట కోసం ఉపయోగించే పేలుడు పదార్థాలు ప్రమాదవశాత్తు పేలిన ఘటనలో గాయపడిన చిన్నారులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి పరామర్శించారు.
హైదరాబాద్‌లోని నిలోఫర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న దండ్ల అంజలి (3), దండ్ల శ్రీదేవి (5)లను సోమవారం ఆయన పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ ఘటనలో ఏడుగురు గాయపడగా, వారిలో ఒకరిని నిజామాబాద్‌కు, ఇద్దరు చిన్నారులను మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని నిలోఫర్ ఆసుపత్రికి, మరొకరిని ఉస్మానియా ఆసుపత్రికి తరలించిన విషయం తెలిసిందే.
నిలోఫర్ ఆసుపత్రికి చేరుకున్న పోచారం శ్రీనివాసరెడ్డి చిన్నారులకు అందిస్తున్న వైద్య సేవలపై వైద్యులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. బాధిత చిన్నారులకు మెరుగైన వైద్యం అందించడంతో పాటు అవసరమైన అన్ని వైద్య సదుపాయాలు కల్పించాలని వైద్యులకు సూచించారు. అనంతరం చిన్నారుల కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. చిన్నారులు త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని ఆకాంక్షించారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో నిలోఫర్ ఆసుపత్రి ఆర్ఎంఓ, ఆసుపత్రి సూపరింటెండెంట్, తాడ్కోల్ సర్పంచ్ రమేష్, మాజీ జడ్పీటీసీ గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మొబైల్ ఫోన్ల రికవరీలో కామారెడ్డి పోలీసుల రికార్డు



రాష్ట్రంలోనే జిల్లా ప్రథమ స్థానం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 02 (ప్రజా జ్యోతి) కమిషనరేట్లు మినహా జిల్లాల వారీగా మొదటి స్థానంలో కామారెడ్డి జిల్లా ప్రతినెలా 150కు పైగా మొబైల్ ఫోన్ల రికవరీ -- ఈ ఏడాది ఇప్పటివరకు 2.23 కోట్ల విలువైన 1397 ఫోన్లు స్వాధీనం గత 45 రోజుల్లోనే 42.24 లక్షల విలువైన 264 మొబైల్ ఫోన్లు రికవరీ చేసిన ప్రత్యేక బృందం సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా ఇప్పటివరకు 5678 మొబైల్ ఫోన్లు గుర్తింపు -- 9.08 కోట్ల విలువైన ఫోన్లు బాధితులకు అప్పగింత

మీ ఫోన్ పోయిందా? అందోళన వద్దు..

సి ఈ ఐ ఆర్ పోర్టల్‌తో తిరిగి పొందండి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర,
సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకుంటూ బాధితుల బాధ్యతను తమ బాధ్యతగా స్వీకరించిన కామారెడ్డి జిల్లా పోలీసులు మొబైల్ ఫోన్ల రికవరీలో అరుదైన ఘనత సాధించారు. రాష్ట్రవ్యాప్తంగా పోలీస్ కమిషనరేట్లను మినహాయిస్తే, జిల్లాల ప్రాతిపదికన మొబైల్ ఫోన్ల రికవరీలో కామారెడ్డి జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచిందని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, హర్షం వ్యక్తం చేశారు. మొబైల్ ఫోన్ పోయిందని లేదా చోరీకి గురైందని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను సులభంగా తిరిగి పొందవచ్చని కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, భరోసా ఇచ్చారు. ప్రస్తుత డిజిటల్ కాలంలో మొబైల్ ఫోన్ అనేది కేవలం సమాచార సాధనం మాత్రమే కాకుండా బ్యాంకింగ్ వివరాలు, వ్యక్తిగత ఫోటోలు, కీలకమైన డేటాను కలిగి ఉండే అత్యంత ముఖ్యమైన పరికరమని ఆయన పేర్కొన్నారు. ఫోన్ పోగొట్టుకోవడం వల్ల వ్యక్తిగత భద్రతకు, గోప్యతకు ముప్పు వాటిల్లే అవకాశం ఉన్నందున, జిల్లా పోలీసు యంత్రాంగం మొబైల్ ఫోన్ల రికవరీపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని వివరించారు. బాధితులకు త్వరితగతిన న్యాయం చేయాలనే లక్ష్యంతో ఇన్‌స్పెక్టర్ సంపత్ పర్యవేక్షణలో, ఆర్ఎస్ఐ బాలరాజు మరియు ఐదుగురు కానిస్టేబుళ్లతో కూడిన ప్రత్యేక సాంకేతిక బృందాన్ని ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. ఈ బృందం అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ప్రతి నెల సగటున 150 కు పైగా మొబైల్ ఫోన్లను రికవరీ చేస్తూ బాధితుల్లో నమ్మకాన్ని పెంపొందిస్తోందని కొనియాడారు. జిల్లాలో రికవరీల గణాంకాలను వెల్లడిస్తూ.. ఇటీవల నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా గత 45 రోజుల్లోనే 42.24 లక్షల విలువైన 264 మొబైల్ ఫోన్లను రికవరీ చేశామని, అలాగే ఈ ఏడాది ఇప్పటివరకు సుమారు 2.23 కోట్ల విలువైన 1397 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. గత ఏడాది కూడా సుమారు 3 కోట్ల విలువైన 1,834 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేశామని గుర్తుచేశారు. సీఈఐఆర్ పోర్టల్ అందుబాటులోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు కామారెడ్డి జిల్లాలో మొత్తం 5678 మొబైల్ ఫోన్లను ట్రాక్ చేసి, గుర్తించి సుమారు 9.08 కోట్ల విలువైన ఫోన్లను బాధితులకు విజయవంతంగా అప్పగించడం జరిగిందని ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా మొబైల్ రికవరీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్రత్యేక బృందాన్ని అభినందించారు. మొబైల్ ఫోన్ పోయిన వెంటనే ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని, కాలయాపన చేయకుండా వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పాటు, దుర్వినియోగం కాకుండా సిమ్ కార్డును బ్లాక్ చేయాలని సూచించారు. అనంతరం పోర్టల్‌లో ఫోన్ ఐ ఎం ఈ ఐ నంబర్‌ను బ్లాక్ చేయాలని కోరారు. పోయిన మొబైల్ ఫోన్ల ద్వారా సైబర్ మోసాలు జరిగే అవకాశం ఉన్నందున, గుర్తుతెలియని లింకులు, అనుమానాస్పద కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. రికవరీ అయిన మొబైల్ ఫోన్లను పొందేందుకు బాధితులు తమ వద్ద ఉన్న సంబంధిత ధ్రువపత్రాలతో జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆర్ఎస్ఐ బాలరాజు (ఫోన్ 8712686114) ని సంప్రదించి తమ మొబైల్ ఫోన్లను పొందవచ్చని తెలిపారు.

మాజీ వైస్ చైర్మన్ ను పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు



సదాశివనగర్, నవంబర్ 02 (ప్రజాజ్యోతి) కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మహిపాల్ రెడ్డి ఇటీవల బైక్ ప్రమాదానికి గురై కాలికి తీవ్ర గాయమై హైదరాబాద్ లో చికిత్స అనంతరం ఇంటికి వచ్చారని విషయం తెలుసుకొని ఉమ్మడి సదాశివనగర్ మండల మాజీ జెడ్పీటీసి పడిగెల రాజేశ్వరరావు, రామారెడ్డి గ్రామ మాజీ ఉప సర్పంచ్ పోతునూరి ప్రసాద్, సీనియర్ నాయకులు రాజేశ్వర్ రెడ్డి సోమవారం పరామర్శించారు. తాడ్వాయి మండలం సంతాయిపేట్ గ్రామంలోని ఆయన నివాసగృహంలో కలిసి వారిని పరామర్శించి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

విగ్రహాల తయారీలో తన కళను ప్రదర్శిస్తున్న గ్రామీణ యువకుడు



ప్రజా జ్యోతి,లింగంపేట్ నవంబర్ 2 లింగంపేట మండలంలోని గాంధీనగర్ గ్రామానికి చెందిన బీమ్ రావు విగ్రహాల తయారీలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నారు అంబేద్కర్, మహాత్మా గాంధీ తెలంగాణ తల్లి ,వేరే వేరే విగ్రహాల తయారీలో ఎంతో నైపుణ్యంతో రూపొందిస్తున్నారు, తన కళా ప్రతిభతో అందమైన విగ్రహాలను తయారు చేస్తూ పలువురు ప్రశంసలు అందుకుంటున్నారు ఇలాంటి కళాకారులను ప్రభుత్వం, ప్రజలు ప్రోత్సహించాలని స్థానికులు కోరుతున్నారు.

లింగంపేట మండలంలో వర్షం



ప్రజా జ్యోతి,లింగంపేట్ నవంబర్ 2 లింగంపేట మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం వర్షం పడింది ఒక్కసారిగా వర్షం పడటంతో వాతావరణం చల్లగా మారింది, రాంపూర్, జల్దిపల్లి, కొండాపూర్, మెంగారం,ముంబాజిపేట్ ఈ గ్రామాల్లో వర్షం పడింది పంట కోత దశలో కురుస్తున్న వర్షాలు రైతాంగానికి తీవ్ర నష్టాన్ని మిగులుస్తాయని చేతికి వచ్చిన పంట నీటిపాలై పెట్టుబడి కూడా దక్కని పరిస్థితి ఏర్పడుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

అండర్-14 జిల్లా స్థాయి ఖో ఖో పోటీలో ఎంపిక

గిద్ద పాఠశాల విద్యార్థులు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 02 (ప్రజా జ్యోతి) రామారెడ్డి మండల కేంద్రంలో జరిగిన జోనల్ స్థాయి టోర్నమెంట్ సెలక్షన్స్ లో ఉత్తమ ప్రదర్శన ప్రదర్శించిన భావన,కవిత, నికెత్ లు ఈనెల 5 న నెమలీ గ్రామంలో జరిగే జిల్లా స్థాయి పోటీలకు ఎంపికవడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు కన్నయ మరియు ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యధయుడు శ్రీనివాస్ మరియు గ్రామ సర్పంచ్ ,ఉప సర్పంచ్, గ్రామ పాలకవర్గం, గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు.

ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడిన నీటి ఎద్దడిపై ఆరుతడి పంటల సాగుకు రైతుల చర్చ



ప్రజా జ్యోతి, లింగంపేట్ నవంబర్ 2 లింగంపేట్ మండల కేంద్రంలో గల గ్రామ రైతుల సంఘం ఆధ్వర్యంలో ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడిన నీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకొని, యాసంగి 2026--27 సీజన్‌లో ఆరుతడి పంటల సాగుపై రైతుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యంగా ఆరుతడి పంటలైన జొన్న, మొక్కజొన్న సాగు విధానాలు, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో పంటల కొనుగోలు పరిమితిని పెంచడం, రైతులకు సరైన మద్దతు ధర కల్పించడం మరియు వ్యవసాయానికి అవసరమైన విద్యుత్ సరఫరా వంటి అంశాలపై విస్తృతంగా చర్చించడం జరిగింది. అనంతరం రైతుల సమస్యలను పరిష్కరించవలసిందిగా గౌరవ మండల రెవెన్యూ అధికారి గారికి మరియు మండల వ్యవసాయ అధికారి గారికి వినతిపత్రం సమర్పించి, ప్రజావాణి కార్యక్రమంలో రైతుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ రైతు కమిటీ అధ్యక్షులు శ్రీ రాజారం బాలయ్య, ఉపాధ్యక్షులు శ్రీ ఆకుల రాములు, కార్యవర్గ సభ్యులు శ్రీ బొల్లారం క్రాంతికుమార్, కిసాన్ మోర్చా సంఘం మండల అధ్యక్షులు శ్రీ చీపురుపోశెట్టి మరియు గ్రామల రైతులు పాల్గొన్నారు.

పీఏసీఎస్ చైర్మన్ గా నాగరాజు బాధ్యతల స్వీకరణ





ప్రజా జ్యోతి,లింగంపేట్ నవంబర్ 2 లింగంపేట మండలంలోని శెట్టిపల్లి, సంగారెడ్డి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గా మణిగిరి నాగరాజు పదవి బాధ్యతలు స్వీకరించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి రైతుల సంక్షేమానికి కృషి చేస్తానన్నారు, ఈ అవకాశం కల్పించిన ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మి, ఉప సర్పంచ్ రాజు, సంఘం డైరెక్టర్లు, సీఈవో, మరియు కాంగ్రెస్ నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజావాణిలో ప్రజల నుంచి 71 ఫిర్యాదులు





జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 02 (ప్రజా జ్యోతి) ప్రజల సమస్యలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలి కామారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ప్రజల నుంచి 71 ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల వారీగా అధికారులకు అందజేస్తూ, ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి నిబంధనల ప్రకారం పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం జిల్లా అధికారులతో మాట్లాడుతూ, ప్రజావాణిలో అందిన ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి జాప్యం చేయకూడదని సూచించారు. ప్రతి అర్జీపై ప్రత్యేక దృష్టి సారించి, ఫిర్యాదుదారులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని, పరిష్కరించిన ఫిర్యాదుల వివరాలను సంబంధిత పోర్టల్‌లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ విక్టర్, డిఆర్ఓ పాండు, సీఈవో చందర్, సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

జనజాతీయ గౌరవ దివస్ వేడుకలను ఘనంగా నిర్వహించాలి



జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 02 (ప్రజా జ్యోతి) గిరిజనుల చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలు, స్వాతంత్ర్య పోరాటంలో వారి పాత్రను ప్రజలకు తెలియజేసే ఉద్దేశంతో నవంబర్ 1 నుంచి 15వ తేదీ వరకు జనజాతీయ గౌరవ దివస్ వేడుకలను జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ తెలిపారు.ఎసోమవారం కామారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో జనజాతీయ గౌరవ దివస్ కార్యక్రమాలకు సంబంధించిన పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గిరిజనుల గొప్ప చరిత్ర, వారసత్వ సంపద, సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు భగవాన్ బిర్సా ముండా చేసిన పోరాటం, త్యాగాలు, గిరిజన సమాజ అభ్యున్నతికి ఆయన చేసిన కృషిని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని పేర్కొన్నారు. నవంబర్ 2 నుంచి 15వ తేదీ వరకు జిల్లాలోని పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాలు, గిరిజన గ్రామాల్లో వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. విద్యార్థులకు గిరిజన చరిత్ర, స్వాతంత్ర్య పోరాటంపై వ్యాసరచన, చిత్రలేఖనం, నినాదాలు, కథలు, కవితలు, క్విజ్ పోటీలు నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా గిరిజన కళలు, చేతివృత్తులు, సంగీతం, నృత్యాలపై ప్రత్యేక కార్యక్రమాలు, గిరిజన కళా ప్రదర్శనలు, పర్యావరణ పరిరక్షణ, మొక్కల నాటడం, పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన గిరిజన ప్రముఖులు, కళాకారులను సన్మానించాలని తెలిపారు. నవంబర్ 15న భగవాన్ బిర్సా ముండా జయంతిని పురస్కరించుకొని జనజాతీయ గౌరవ దివస్‌ను ఘనంగా నిర్వహించి ఆయనకు ఘన నివాళులు అర్పించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ విక్టర్ డిఆర్డిఓ దామోదర్ రెడ్డి సీఈవో చందర్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ముకుంద రెడ్డి డిఆర్ఓ పాండు జిల్లా గిరిజన సంక్షేమ అధికారి సౌజన్య,తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

రెస్టారెంట్లలో కృత్రిమ ఆహార రంగుల తనిఖీలు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 02 (ప్రజా జ్యోతి) వినియోగం,అపరిశుభ్రతపై తనిఖీలు అనుమతిలేని కృత్రిమ రంగులు వినియోగిస్తే కఠిన చర్యలు ఆహార భద్రత అధికారి విక్రమ్ కామారెడ్డి జిల్లాలో ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన ఆహార పదార్థాలు అందించాలనే లక్ష్యంతో ఆహార భద్రతా శాఖ ఆధ్వర్యంలో సోమవారం రెస్టారెంట్లు, ఆహార విక్రయ కేంద్రాల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా కామారెడ్డి పట్టణంలోని అల్ సుభాన్ రెస్టారెంట్‌ను ఆహార భద్రత అధికారి విక్రమ్ తనిఖీ చేశారు. తనిఖీల సందర్భంగా చికెన్ కూరలు, వేయించిన అన్నం తదితర వంటకాల తయారీలో అనుమతిలేని కృత్రిమ ఆహార రంగులు వినియోగిస్తున్నట్లు గుర్తించారు. అంతేకాకుండా వంటశాల అపరిశుభ్రంగా ఉండటం, వ్యర్థాల నిర్వహణ సక్రమంగా లేకపోవడం, వంట సిబ్బంది తల కవర్లు, చేతి తొడుగులు, ఏప్రాన్లు ధరించకపోవడం వంటి లోపాలను గుర్తించారు. ఈ సందర్భంగా మానవ వినియోగానికి పనికిరాని సుమారు 15 కిలోల నిల్వ ఆహార పదార్థాలను అక్కడికక్కడే ధ్వంసం చేశారు. అనుమానిత ఆహార నమూనాలను సేకరించి పరీక్షల నిమిత్తం ప్రయోగశాలకు పంపించారు. సంబంధిత ఆహార వ్యాపార సంస్థకు ఆహార భద్రత మరియు ప్రమాణాల చట్టం, 2006లోని సెక్షన్ 32 ప్రకారం నోటీసు జారీ చేశారు. అదేవిధంగా కామారెడ్డి పట్టణంలోని ఎస్ఎస్ఎస్ టిఫిన్ సెంటర్‌ను కూడా తనిఖీ చేశారు. అక్కడ వంటశాల అపరిశుభ్రంగా ఉండటం, వ్యర్థాల నిర్వహణ సక్రమంగా లేకపోవడం వంటి పరిశుభ్రతా లోపాలను గుర్తించారు. సంబంధిత సంస్థకు మెరుగుదల నోటీసు జారీ చేసి, అనుమానిత ఆహార నమూనాలను సేకరించి ప్రయోగశాలకు పంపించారు. ప్రయోగశాల నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు.




ఈ సందర్భంగా ఆహార భద్రత అధికారి విక్రమ్ మాట్లాడుతూ, హోటళ్లు, రెస్టారెంట్ల నిర్వాహకులు ఆహార భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. వంటశాలలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు ఆహార తయారీలో నాణ్యమైన ముడి పదార్థాలను మాత్రమే వినియోగించాలని, సిబ్బంది వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని తెలిపారు. ఆహార పదార్థాల్లో నిబంధనలకు విరుద్ధంగా కృత్రిమ రంగులు కలపడం నిషేధమని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలకు విజ్ఞప్తి ప్రజలు హోటళ్లు, రెస్టారెంట్లలో ఆహార పదార్థాలను కొనుగోలు చేసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, అధికంగా కృత్రిమ రంగులు కలిపిన ఆకర్షణీయమైన ఆహార పదార్థాలను తీసుకోవద్దని సూచించారు. ఆహార నాణ్యత, పరిశుభ్రత విషయంలో అనుమానాలు ఉన్నట్లయితే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు.

చిన్న మల్లారెడ్డిలో గ్రామ సంఘ భవన నిర్మాణానికి ముగ్గు

వీబీజీ రామ్ జి నిధులతో రూ.10 లక్షల వ్యయంతో భవన నిర్మాణం

కామారెడ్డి రూరల్ నవంబర్ 2(ప్రజాజ్యోతి) కామారెడ్డి మండలం చిన్న మల్లారెడ్డి గ్రామంలో గ్రామ సంఘ భవన నిర్మాణానికి అడుగులు పడ్డాయి. వీబీజీ రామ్ జి నిధుల ద్వారా రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న గ్రామ సంఘ భవనానికి ముగ్గు పోసే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని మహిళా సంఘాలకు ప్రత్యేక వసతులు కల్పించడంతో పాటు, వారి సమావేశాలు, ఇతర సంఘ కార్యకలాపాలకు ఈ భవనం ఎంతగానో ఉపయోగపడనుంది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భీమయ్యల లక్ష్మి రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మిరాజా గౌడ్, ఉపసర్పంచ్ కమ్మరి స్వప్న లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచ్ రామా గౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్ ఆనంద్ రావు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొమ్మరి సిద్ధరాములు, వార్డు మెంబర్ ఐకేపీ స్వరూప, గ్రామ సంఘ అధ్యక్షురాలు, కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం మంజూరు చేస్తున్న నిధులను సద్వినియోగం చేసుకుంటూ అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని తెలిపారు. రూ.10 లక్షల నిధులతో నిర్మించనున్న ఈ గ్రామ సంఘ భవనం మహిళా సంఘాల ఐక్యతకు, ఆర్థిక అభివృద్ధికి, మహిళా సాధికారతకు కేంద్రంగా నిలవనుందని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధిలో అందరూ భాగస్వాములై సహకరించాలని కోరారు.

రాజంపేట పోలీస్ స్టేషన్‌ను తనిఖీ




జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 02 (ప్రజా జ్యోతి) పోలీస్ పనితీరులో నిర్లక్ష్యానికి తావులేకుండా సమర్థవంతమైన సేవలు అందించాలి.నేరాల నియంత్రణకు నిరంతరం అప్రమత్తంగా ఉండాలి.పెండింగ్ కేసుల దర్యాప్తు వేగవంతం చేసి బాధితులకు సత్వర న్యాయం అందించాలి.అనుమానిత వ్యక్తులు, రౌడీషీటర్ల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలి.జిల్లా ఎస్పి యం రాజేష్ చంద్రకామారెడ్డి జిల్లాలో పోలీస్ శాఖ పనితీరును మరింత మెరుగుపరచడంతో పాటు, ప్రజలకు అత్యుత్తమ మరియు సమర్థవంతమైన పోలీస్ సేవలు అందించడమే ప్రధాన లక్ష్యంగా వార్షిక తనిఖీల్లో భాగంగా జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర,రాజంపేట పోలీస్ స్టేషన్‌ను సందర్శించి సమగ్ర తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో ముందుగా నిర్వహించిన పరేడ్ ను ఎస్పీ పరిశీలించి, సిబ్బందికి విధుల నిర్వహణకు సంబంధించి పలు కీలక సూచనలు, మార్గదర్శకాలను అందజేశారు. టెలికాన్ఫరెన్స్ ద్వారా సిబ్బందికి అందుతున్న సమాచారం, సూచనలు సక్రమంగా చేరుతున్నాయా లేదా అనే విషయాన్ని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తిగా వినియోగించుకుంటూ విధుల నిర్వహణలో అత్యుత్తమ సమన్వయం, అప్రమత్తతతో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు.అనంతరం పోలీస్ స్టేషన్ సిబ్బందితో సుదీర్ఘంగా మాట్లాడి, వారు నిర్వహిస్తున్న విధులు, అనుసరిస్తున్న విధానాలు, విధుల నిర్వహణలో ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది సమస్యలను తెలుసుకుంటూ, విధి నిర్వహణలో ఎదురయ్యే ఇబ్బందులను సమర్థవంతంగా అధిగమిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు.రాజంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాల తీరు, అనుమానిత వ్యక్తులు, రౌడీషీటర్ల వివరాలు, వారి కదలికలపై సిబ్బందిని అడిగి తెలుసుకుని, నేరాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు. అనుమానితులపై నిరంతరం నిఘా ఉంచాలని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్‌లోని రికార్డ్ ల నిర్వహణ కేసు ఫైళ్లు, క్రైమ్ రికార్డులు, ఎఫ్ఐఆర్‌ల నమోదు , కేసును డైరీలు, పెండింగ్ కేసులు మరియు వివిధ రికార్డుల నిర్వహణను ఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించారు. రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ అత్యంత క్రమబద్ధంగా నిర్వహించాలని, పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి కేసులోనూ నాణ్యమైన దర్యాప్తు చేపట్టి బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుడితో మర్యాదపూర్వకంగా వ్యవహరించి, వారి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సూచించారు. గ్రామస్థాయిలో వీపీఓ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేస్తూ పోలీస్-ప్రజల మధ్య సత్సంబంధాలను మరింత బలోపేతం చేయాలని పేర్కొన్నారు.మహిళలు మరియు చిన్నారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, షీ టీమ్స్ ద్వారా క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఎస్పీ ఆదేశించారు. సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా మరియు ఇతర అసాంఘిక కార్యకలాపాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిసరాలు, రికార్డు గదులు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా, సుందరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీస్ శాఖలో ప్రతి ఒక్కరూ అత్యంత బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని, ప్రజల రక్షనే ధ్యేయంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో భిక్నూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జె. నరేష్,రాజంపేట పోలీస్ స్టేషన్ యస్ఐ భువనేశ్వర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.


రాఘవపూర్ ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ, వి.బి.జి. రామ్ పనులు ప్రారంభం



గ్రామ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతున్న గ్రామపంచాయతీ పాలకవర్గం

కామారెడ్డి రూరల్ నవంబర్ 2 ప్రజా జ్యోతి కామారెడ్డి మండలం రాఘవపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణాలకు మార్కౌట్, భూమిపూజ కార్యక్రమంతో పాటు ముగ్గు వేసే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు లావణ్య, శ్రీనివాస్ ఇళ్ల నిర్మాణాలకు శ్రీకారం చుట్టారు. అదేవిధంగా గ్రామంలో వి.బి.జి. రామ్ పనులను కూడా ప్రారంభించారు. గ్రామంలో అభివృద్ధి పనులు, ఉపాధి అవకాశాల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ పనులు చేపట్టడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమాల్లో గ్రామ సర్పంచ్ ఎడ్ల వీనిల నరేష్, ఉపసర్పంచ్ నరేష్, గ్రామ కార్యదర్శి మాధవి లత, ఇందిరమ్మ కమిటీ సభ్యులు శేఖర్, నరేష్, రేవతి, సునీత, రాజమణి, బీజేపీ గ్రామ అధ్యక్షుడు మంద రవీందర్, ఫీల్డ్ అసిస్టెంట్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని, గ్రామ అభివృద్ధికి అవసరమైన పనులను ప్రాధాన్యత క్రమంలో చేపడుతూ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

పచ్చి ధాన్యాన్ని అమ్మడంలో మొగ్గు చూపుతున్న రైతులు







ప్రారంభమైన వరి కోతలు కనిపించని కొనుగోలు కేంద్రాలు..?
విచ్చలవిడిగా దండుకుంటున్న రైస్ మిల్లర్లు..?
నష్టాల ఊబిలోకి ఇరుక్కుపోతున్న రైతులు..?
దళారులకు అమ్ముకుంటున్నరైతులు..?
సొమ్ము చేసుకుంటున్న దళారులు....?
బాయిల్డ్ పేరుతో పచ్చిధాన్యాన్ని సేకరిస్తున్న వైనం..?
అధికారుల నిర్లక్ష్యమే దీనికి కారణమా...?
తరుగు పేరుతో దండు కుంటున్నారు...!
అంతర్ జిల్లాల నుండి ఎగుమతులు దిగుమతులు..?

ప్రజా జ్యోతి ప్రత్యేక కథనం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 02(ప్రజా జ్యోతి) ఈ ఖరీఫ్ సీజన్లో ఎలినోవో ప్రభావం వలన కష్టకాలంలో గట్టెక్కిన రైతు కాస్త పెట్టుబడి పై ఉపశమనం దొరుకుతుందన్న సమయంలో వరి పండించిన రైతులకు దళారుల శాపం తప్పడం లేదు. జిల్లాలో పలు మండల పరిధిలో సుమారు వేల ఎకరాలపైగా వరి సాగు చేశారు.మొట్ట మొదటగా వరినట్లు పూర్తి చేస్తారు, వరి కోతలు కూడా ముందుగానే వచ్చాయి. ప్రస్తుతం ఉమ్మడి జిల్లా లో పలు మండలాలలో గత పక్షం రోజులుగా వరి కోతలు ప్రారంభమయ్యాయి. ఒకవైపు వర్షాలు,ఈదురు గాలులు భయం, భయపెడుతున్న వాతావరణం, వెంటాడటంతో కోసిన ధాన్యాన్ని పచ్చిగా ఉండగానే దళారులకు అమ్ముకుంటున్నారు. దళారులు కూడా రైతుల అవసరాలను బట్టి ధర పెట్టడంతో అన్నదాతలు పచ్చి ధాన్యాన్ని అమ్ముకుంటున్నారు. కోసి ఎండబెట్టి అమ్ముకునే లా ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం లో నిర్లక్ష్యం.

ప్రభుత్వ నిబంధనలను విస్మరిస్తున్నరు...!

ఈ మధ్య గతంలో ఏక్కడి ధాన్యాన్ని అక్కడనే ఆపివేయాలని ప్రభుత్వ నిబంధనలు అమలు చేశారు. ఒక జిల్లా నుండి మరో జిల్లాకు ఎలాంటి ధాన్యం కూడా సరపారా చేయడానికి వీలులేదని జీవో జారీ చేసిన ప్రభుత్వం, నిబంధనలు తుంగలో తొక్కిన విధంగా దళారులు అంతర్ జిల్లాల నుండి ఎగుమతులు, దిగుమతులు, చేస్తూనే ఉన్నారు. రైతుల అవసరాలను బట్టి వారి ఆర్థిక పరిస్థితులు బాగోలేక అన్నదాతలు పచ్చి ధన్యాన్ని వ్యాపారస్తులకు అమ్ముకుంటున్నారు. ముందుగానే వరి కోతలు వస్తాయని తెలిసిన అధికార యంత్రాంగం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యం వహించడం, తప్పని పరిస్థితుల్లో ధాన్యాన్ని వ్యాపారస్తులకే అమ్ముకుంటున్నారు.

తరుగు పేరుతో దోపిడి చేస్తున్న వైనం...?

మూడు కిలోల తరుగు తీసి 60 కిలోల సంచి భర్తీతో ధాన్యాన్ని వ్యాపారస్తులు రైతుల వద్ద నుంచి కొనుగోలు చేస్తున్నారు. అదేవిధంగా అదనంగా క్వింటాల్ కు రెండు కిలోల చొప్పున రైతుకు తెలవకుండానే తరుగు పేరుతో మోసం చేస్తున్న వైనం. ఇట్టి తెరవెనుక బాయిల్డ్ రైస్ మిల్ల యాజమాన్యం ఉందనే చెప్పవచ్చు..? రైస్ మిల్లర్లు ఏదేచ్ఛగా తెచ్చిన ధాన్యాన్ని కచ్చా, పచ్చిగా , ఉందని పలు కారణాలతో రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తూ దళారులకు నచ్చిన ధరకు రేటుని నిర్ణయించి తదుపరి తరుగు పేరుతో సంచికి కీలో అదనంగా మరో కిలో ధర్మకంట పేరుతో తన్నుకు మరో 10 కిలోల చొప్పున యదేచ్ఛగా అధికారుల అండదండలతో వచ్చిన కాడికి అందినంత దండుకునే స్థాయిలో దిగజారుతున్న వైనం.

గిట్టుబాటు ధర అంత అంతే...?

ఈ విధంగా పచ్చిధాన్యాన్ని అమ్మే రైతుకు గిట్టుబాటు ధర ధాన్యానికి క్వింటాల్కు 2800 నుంచి 3150 ధర అందించడంతో రైతులు ఇందులో జరుగుతున్న మోసాన్ని గుర్తించలేక మోసపోతున్నాం అనే ఆలోచన లేక
దళారులను నమ్మి ధాన్యాన్ని అమ్ముకుంటున్న రైతులు, ఇట్టి వ్యవహారంపై ప్రభుత్వ యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోకపోవడమే కారణం. వాస్తవానికి ప్రస్తుత పరిస్థితులలో గత కొన్ని రోజుల క్రితం వరిలో మెడ విరుపు, కొంకి నల్లి, ఈదురు గాలులతో, కండంతొలిచు తెగులుతో వరిలో దిగుబడిపై నష్ట ప్రభావం కొంతవరకు వాటిల్లింది.

రైతుల నడ్డివిరుస్తున్న దళారులు...!

సొమ్ము చేసుకుంటున్నారు అనడంలో సందేహం లేదు..? ఇలాంటి నష్టాలు ప్రభావం వలన ప్రస్తుత కొనుగోలు కేంద్రాలు సరైన సమయంలో ప్రారంభం కనందున తప్పని పరిస్థితులలో ప్రస్తుతం రైతులు ఇదే సరైన గిట్టుబాటు ధర అనుకోని, అన్నదాతలు ధాన్యం కొనుగోలు కేంద్రం వైపు ఎదురు చూడకుండా కోసిన ధాన్యం కోసినట్లుగానే వ్యాపారస్తులకు అమ్ముకుంటున్నారు.ఈ ఖరీఫ్ కాలం సీజన్లో పండించిన దిగుబడి రైతులకు అంతంత మాత్రమే ఎకరాకు 23 నుంచి 28 క్వింటాళ్ల వరకు దిగుబడి రావడంతో అన్నదాతలు ఆవేదనకు గురవుతున్నరు.

ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి..!

ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టి కట్టుదిట్టమైన ఆంక్షలతో చర్యలు చేపడితే అన్నదాత ముఖంలో ఆనంద ఉత్సవాలు కనిపిస్తాయి. ఒక జిల్లా లోనే సుమారు 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం మార్కెట్లోకి రానున్నట్లు అధికారులు అంచన వేస్తున్నారు...? రైతులు కొనుగోలు కేంద్రాలను వినియోగించడం వలన జిల్లాలో మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని అధికారులు అంచనా వేస్తున్నారు. అని సమాచారం.పక్షం రోజులపాటు ఎండలు కొట్టడం వలన 70 శాతం వరి కోతలు పూర్తయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

ధాన్యం కొనుగోలు కేంద్రాలపై దృష్టి పెట్టాలి...!

అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు పై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. పాలకులు, ప్రతిపక్ష నాయకులు అందరూఅన్నదాతల గోస చూసేవారు లేకుండా పోయారు.తప్పని పరిస్థితిలో అన్నదాతలు పచ్చి దాన్యాన్ని వ్యాపారస్తులకు అమ్ముకుంటున్నారు. ఇదే అదునుగా దళారులు సొమ్ము చేసుకుంటున్నారు. ఇట్టి సందర్భాన్ని అరికట్టే విషయంపై ప్రభుత్వం పూర్తి చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు విశ్వసిస్తున్నారు.

పాత కక్షల నేపథ్యంలో వ్యక్తిపై కేసు నమోదు

ఎస్సై టీ. మురళి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 02 (ప్రజా జ్యోతి) బీరు సీసాతో దాడికి యత్నించి గాయపరిచిన ఘటనలో నిందితుడు గంగావత్ సురేష్‌ను సోమవారం రామారెడ్డి పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. వివరాల్లోకి వెళితే, సుమారు నెల రోజుల క్రితం గ్రామంలో జరిగిన గొడవల నేపథ్యంలో బాధితుడిపై కక్ష పెంచుకున్న నిందితుడు, ఘనపూర్ ఆర్ కు చెందిన బాధితుడు లక్ష్మణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు 30-10-2026 రాత్రి రెడ్డిపేట నుంచి తన గ్రామానికి వెళ్తున్న బాధితుడిని మార్గమధ్యలో అడ్డగించి బీరు సీసాతో దాడికి యత్నించాడు. ఈ క్రమంలో బాధితుడి కుడి కాలికి గాయమైంది. అనంతరం బాధితుడి ఇంటి వద్దకు ట్రాక్టర్‌తో వెళ్లి మరోసారి దాడికి యత్నించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు, నిందితుడు గంగావత్ సురేష్‌ను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచగా, రిమాండ్‌కు తరలించినట్లు రామారెడ్డి ఎస్ఐ టీ. మురళి తెలిపారు.

మధ్యాన్న భోజనం ఆకస్మిక తనిఖీ





గ్రామ సర్పంచ్ బండి ప్రవీణ్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 02 (ప్రజా జ్యోతి) రామారెడ్డి జెడ్పిహెచ్ఎస్ గర్ల్స్ హై స్కూల్లో సోమవారం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన గ్రామ సర్పంచ్ బండి ప్రవీణ్ మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించవలసిందిగా పాఠశాల ప్రధానోపాధ్యాయున్ని ఆదేశించడం జరిగింది. మధ్యాహ్నం భోజన పథకంలో అవకతవకలు జరిగితే సహించేది లేదని విద్యార్థుల ఆరోగ్యమే ముఖ్యమని తెలపడం జరిగింది.పేద విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడానికి అందరూ కృషి చేయాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ హస్మయొళ్ల నవీన్, అధ్యాపక బృందం పాల్గొనడం జరిగింది.

గవర్నర్ కోటా ఎమ్మెల్సీలపై కాంగ్రెస్ కసరత్తు.. రేసులో ఉన్నది వీరే!

హైదరాబాద్ : తెలంగాణలో నవంబర్ 14తో మూడు గవర్నర్ కోటా ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ కానున్నాయి. దీంతో అధికార కాంగ్రెస్ పార్టీలో ఆశావహుల సందడి మొదలైంది. సామాజిక సమీకరణాలను దృష్టిలో పెట్టుకొని మూడు స్థానాలను భర్తీ చేయాలని పార్టీ నాయకత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఎస్సీ మాదిగ, బీసీ, ఓసీ వర్గాలకు ప్రాధాన్యత ఇచ్చే అంశంపై చర్చ జరుగుతోంది. ఇప్పటికే పలువురు నేతలు తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. తెలంగాణ కాంగ్రెస్‌లో ఎమ్మెల్సీ పదవుల సందడి మొదలైంది. నవంబర్ 14తో ఖాళీ కానున్న మూడు గవర్నర్ కోటా ఎమ్మెల్సీ స్థానాల కోసం పార్టీలో తీవ్ర పోటీ నెలకొంది. పదేళ్ల పాటు పార్టీ కోసం పనిచేసిన నేతలు ఇప్పుడు ఈ పదవులపై ఆశలు పెట్టుకున్నారు. దీంతో ఎవరికి అవకాశం దక్కుతుందనే అంశం కాంగ్రెస్ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది. మూడు స్థానాల్లో ఒకటి ఎస్సీ మాదిగ సామాజికవర్గానికి కేటాయించే అవకాశం ఉందనే చర్చ జరుగుతోంది. ఈ రేసులో దొమ్మాటి సాంబయ్య, నాగరిగారి ప్రీతమ్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. మరోవైపు మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, చారుకొండ వెంకటేష్, కూడా తమ ప్రయత్నాలు చేస్తున్నారు.ఇక ఓసీ కోటాలో బ్రాహ్మణ సామాజికవర్గానికి అవకాశం కల్పించాలనే ప్రతిపాదన ఉన్నట్లు తెలుస్తోంది. ఈ వర్గం నుంచి హార్కర వేణుగోపాల్ పేరు ప్రధానంగా వినిపిస్తుండగా.. దయాసాగర్ పేరు కూడా చర్చలో ఉంది.మరోవైపు బీసీ సామాజికవర్గం నుంచి భారీగా ఆశావహులు ఉన్నారు. పద్మశాలి వర్గానికి అవకాశం దక్కవచ్చనే ప్రచారం జరుగుతోంది. ఈ రేసులో ఈరవత్రి అనిల్, కైలాష్ నేత, సంగీశెట్టి జగదీశ్వర్, జక్కని అనితతో పాటు మరికొందరి పేర్లు వినిపిస్తున్నాయి. యాదవ సామాజికవర్గం నుంచి చరణ్ కౌశిక్ యాదవ్, లోకేష్ యాదవ్, లింగం యాదవ్ పేర్లు కూడా పరిశీలనలో ఉన్నట్లు చర్చ జరుగుతోంది. మహిళా ప్రాతినిధ్యం కోణంలో సునీత రావు పేరు వినిపిస్తోంది.మొత్తంగా మూడు ఎమ్మెల్సీ స్థానాల భర్తీలో సామాజిక సమీకరణాలే కీలకం కానున్నాయి. పదవులు దక్కని నేతలకు ఏఐసీసీ కార్యదర్శులు, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్లుగా అవకాశం కల్పించే అంశం కూడా చర్చకు వస్తోంది. అయితే చివరకు కాంగ్రెస్ అధిష్టానం ఎవరికి అవకాశం కల్పిస్తుందనేది ఉత్కంఠగా మారింది

సిటీ మధ్యలో రియల్ జోరు

హైదరాబాద్ : హైదరాబాద్ మహానగరం వేగంగా విస్తరిస్తోంది. అయితే ఒకప్పుడు రియల్ ఎస్టేట్‌కు కేంద్ర బిందువైన సెంట్రల్ హైదరాబాద్ ఇప్పుడు మళ్లీ జోరు కనబరుస్తోంది. పూర్వ వైభం దిశగా వడి వడిగా అడుగులు వేస్తోంది. పాత ఇళ్ల స్థానంలో కొత్త ఆకాశ హర్మ్యాలు వెలుస్తున్నాయి. ఆకాశాన్ని తాకేలా భవనాలతో అందరి చూపుని ఆకర్షిస్తోంది.దేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో హైదరాబాద్ ముందు వరుసలో ఉంటుంది. నగరం నలుమూలల విస్తరిస్తూ మల్టీనేషనల్ కంపెనీలను ఆకర్షిస్తోంది. అయితే, ఒకప్పుడు వ్యాపార, వాణిజ్య, నివాస, ఉపాధి కేంద్రాలకు కేంద్ర బిందువుగా ఉన్న సెంట్రల్ హైదరాబాద్ ఇప్పుడు మళ్లీ ఫోకస్‌లోకి వచ్చింది. మళ్లీ పూర్వ వైభవం దిశాగా అడుగులు వేస్తోంది. బషీర్‌బాగ్, సైఫాబాద్ వంటి ప్రాంతాల్లో ఆకాశ హర్మ్యాలు వెలిశాయి. ఎత్తయిన రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్ భవనాలు నిర్మితమవుతున్నాయి. బేగంపేట విమానాశ్రయం తరలింపు, ట్రాఫిక్ సమస్యల వంటి వివిధ కారణాలతో ఈ ప్రాంతం శోభ తగ్గినా.. ప్రస్తుతం పాత భవనాల పునర్నిర్మాణం, పరిశ్రమల భూముల వినియోగంలో మార్పుల ద్వారా సరికొత్త రియల్ ఎస్టేట్ రంగును సంతరించుకుంటోంది. లగ్జరీ గేటెడ్ కమ్యూనిటీలు, ఆకాశహర్మ్యాల నిర్మాణాలు జోరందుకుంటున్నాయి.నగరంలోని కోర్ సిటీలో ఖాళీ స్థలాల లభ్యత దాదాపు శూన్యం కావడంతో దెవలపర్లు రీ-డెవలప్మెంట్ నమూనాపై దృష్టి సారించారు. ఒకప్పుడు ఔటర్ రింగ్ రోడ్ లోపల ఉన్న పరిశ్రమలను బయటకు తరలించే క్రమంలో, ప్రభుత్వం ఆ భూముల కేటగిరీని నివాస ప్రాజెక్టులకు మార్చడంతో భారీ ప్రాజెక్టులకు మార్గం సుగమమైంది. పాత ఐదంతస్తుల భవనాలు, ఫ్యాక్టరీలు, స్టూడియోలను కూల్చివేసి వాటి స్థానంలో 20 నుంచి 50 అంతస్తుల భారీ నివాస కాంప్లెక్స్‌లను నిర్మిస్తున్నారు. పంజాగుట్ట, బేగంపేట, అబిడ్స్, ఆర్టీసీ క్రాస్ రోడ్స్, సోమాజిగూడ, కవాడిగూడ, వీఎస్‌టీ, గోల్కొండ చౌరస్తాలలో భారీ హైరైజ్ ప్రాజెక్టులు అందుబాటులోకి వచ్చాయి.ఐటీ కారిడార్‌తో పోలిస్తే సెంట్రల్ హైదరాబాద్‌కు ఉన్న మౌలిక సదుపాయాలే దీని పునరుజ్జీవనానికి ప్రధాన కారణం. బస్సు, ఎంఎంటీఎస్ రైలు, మెట్రో కనెక్టివిటీ అందుబాటులో ఉండడం ప్లస్ పాయింట్. కేవలం 20 నుంచి 30 నిమిషాల్లో ప్రైవేట్, పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ ద్వారా గచ్చిబౌలి, హైటెక్ సిటీలకు చేరుకునే సౌలభ్యం ఉంది. నగరంలోనే అత్యుత్తమ విద్యా సంస్థలు, కార్పొరేట్ హాస్పిటళ్లు, ప్రభుత్వ కార్యాలయాలు, షాపింగ్ మాల్స్, హుస్సేన్ సాగర్ వంటి పర్యాటక ప్రాంతాలు సమీపంలోనే ఉన్నాయి.తరతరాలుగా సెంట్రల్ హైదరాబాద్‌లోనే నివసిస్తున్న వ్యాపారవేత్తలు, ఉద్యోగుల కుటుంబాలు తమ నివాసాలను నూతన జీవనశైలికి తగ్గట్టుగా అప్ గ్రేడ్ చేసుకోవాలని కోరుకుంటున్నారు.

బోధన్ డిపో మేనేజర్‌కు వినతి పత్రం అందజేసిన టీజీవీపీ కార్యదర్శి!



బోధన్ డిపో నుండి విద్యార్థులకు సకాలంలో బస్సులు నడిపి, ఇబ్బందులు తొలగించాలని కోరుతూ టీజీవీపీ డివిజన్ కార్యదర్శి నిఖిల్ డిపో మేనేజర్‌కు వినతి పత్రం అందజేశారు.బోధన్ డిపో నుండి సకాలంలో బస్సులు నడిపి విద్యార్థులు నాలుకోవాలని పిజివిపి డివిజన్ కార్యదర్శి నిఖిల్ బోధన్ డిపో మేనేజర్ కు వినతి పత్రం అందజేశారు. తెలంగాణ మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాలైన రెంజల్ మండలం,కందకుర్తి,నీలా, పేపర్ మిల్, సాఠాపూర్ గ్రామాల నుండి బోధన్ పట్టణానికి వెళ్లే కళాశాల విద్యార్థులకు సకాలంలో బస్సులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.బస్సులు సమయపాలన పాటించకపోవడంతో విద్యార్థులకు విలువైన పాఠ్యాంశాలు అందుకోలేకపోతున్నారని ఆయన గుర్తు చేశారు. రెంజల్ మండలంలో సుమారు వందల మంది విద్యార్థులు బోధన్ పట్టణంలోని పాఠశాలలు కళాశాలలకు విద్యను అభ్యసించేందుకు వెళ్తున్నారని బస్సులు సకాలంలో రాకపోవడంతో పేద విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. తక్షణమే విద్యార్థుల సమస్యలను దృష్టిలో పెట్టుకొని సమయపాలన పాటించడంతోపాటు అదనంగా బస్సులు నడపాలని విజ్ఞప్తి చేశారు.

ఎన్ పోర్స మెంట్ దాడుల్లో హోటల్స్.....

హైదరాబాద్ : భాగ్యనగరంలో బిర్యానీ, చాయ్, రుచికరమైన వంటకాల కోసం నిత్యం వేలాది మంది క్యూ కట్టే ప్రముఖ హోటళ్లు, రెస్టారెంట్ల అసలు బండారం ఫుడ్ సేఫ్టీ అధికారుల ఆకస్మిక దాడుల్లో బట్టబయలైంది. టీజీ సేఫ్ విభాగం ఫుడ్ సేఫ్టీ అధికారులు, పోలీసులతో కూడిన 22 ప్రత్యేక ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు గోల్కొండ, చార్మినార్ జోన్లలో ఏకకాలంలో భారీ తనిఖీలు చేపట్టాయి. ఈ ఆపరేషన్‌లో నగరంలో అత్యంత పేరుగాంచిన షాగౌస్, హోటల్ నయాబ్, మెహఫిల్, సొహైల్ వంటి రెస్టారెంట్ల వంటగదుల్లో కనిపించిన దృశ్యాలు అధికారులనే నివ్వెరపరిచాయి.ప్రజల ఆరోగ్యాన్ని గాలికొదిలేసి తీవ్రమైన అపరిశుభ్రత, నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడిన మొత్తం 14 ప్రముఖ రెస్టారెంట్ల ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్సులను అధికారులు తక్షణమే సస్పెండ్ చేస్తూ, వాటి కార్యకలాపాలను వెంటనే నిలిపివేయాలని కఠిన ఆదేశాలు జారీ చేశారు. తనిఖీల సందర్భంగా ప్రముఖ హోటళ్ల వంటగదుల్లో వెలుగుచూసిన పరిస్థితులు భయానకంగా ఉన్నాయి. కుళ్ళిపోయిన కూరగాయలు, ఫంగస్ పట్టిన ఆహార పదార్థాలు, ఎక్స్‌పైరీ అయిపోయిన సరుకులను యథేచ్ఛగా వినియోగిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. పచ్చి మాంసాన్ని, శాకాహార వంటకాలను నిబంధనలకు విరుద్ధంగా ఒకేచోట నిల్వ ఉంచడం, ఒకసారి వాడిన నూనెనే మళ్లీ మళ్లీ మరిగిస్తూ వంటలు చేస్తుండటం బయటపడింది.అన్నింటికంటే దారుణంగా.. వంటగదుల్లో ఎలుక రెట్టలు, బొద్దింకలు, ఈగలు స్వైరవిహారం చేస్తుండగా, కొన్నిచోట్ల కిచెన్లలో పిల్లులు తిరుగుతున్నట్లు అధికారులు నివేదికలో పేర్కొన్నారు. మురుగునీటి నిల్వలు, గ్రీజుతో పేరుకుపోయిన చిమ్నీలు, చితికిపోయిన ఫ్లోరింగ్ నడుమ.. సిబ్బంది కనీసం ఆప్రాన్లు, హెయిర్‌నెట్స్ కూడా ధరించకుండా ఆహారాన్ని తయారు చేస్తున్నారు.లైసెన్సులు రద్దయిన 14 రెస్టారెంట్లలో శాలిబండలోని షాగౌస్ కేఫ్, నయాపూల్ హోటల్ నయాబ్, సంతోష్‌నగర్ లక్కీ రెస్టారెంట్, దిల్?సుఖ్?నగర్ మెహఫిల్, మలక్‌పేట్ సొహైల్ రెస్టారెంట్‌లతో పాటు టోలిచౌకి, సంతోష్ నగర్‌లలోని శ్రీ రాఘవేంద్ర ఉడిపి వెజ్ హోటళ్లు, గుడిమల్కాపూర్‌లోని శ్రీ బాలాజీ ఫ్యామిలీ ధాబా, సిద్ధిఖ్ కబాబ్ సెంట్రల్ కిచెన్,

నవంబర్ 5 న జరిగే జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ 50 ఏండ్ల అమరత్వ స్ఫూర్తి ర్యాలీని జయప్రదం చేయండి



పి డి ఎస్ యూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్ గౌతమ్ కుమార్, జన్నారపు రాజేశ్వర్

ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి డి ఎస్ యూ) నిజామాబాద్ జిల్లా కార్యవర్గ ఆధ్వర్యంలో స్థానిక బోధన్ పట్టణంలోని పీఆర్టీ యూ భవన్లో పత్రికా విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది . ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు ఆర్ గౌతమ్ కుమార్, ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ లు మాట్లాడుతూ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమాజ మార్పుకై కామ్రేడ్ జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ ఉద్యమించాడని, పాలకవర్గ తప్పుడు విధానాలపై పోరాడిన జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ ను నాటి పాలకులు ఎన్కౌంటర్ పేరిట పొట్టన పెట్టుకున్నారని, వారి స్ఫూర్తితో రాష్ట్రవ్యాప్తంగా బలమైన విద్యార్థి ఉద్యమాన్ని పి డి ఎస్ యూ నిర్మించిందని వారు పేర్కొన్నారు. నాటినుండి నేటి వరకు పాలకులు ప్రశ్నించే తత్వాన్ని తట్టుకోలేరని నాటి నుండి నేటి వరకు పాలకవర్గ తప్పులను ఎత్తి చూపిన విద్యార్థులపై తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నారని వారు గుర్తు చేశారు .
రాష్ట్రంలో విద్య పేరిట తీవ్రమైన దోపిడీ జరుగుతున్నదని ప్రైవేటీకరణ కార్పొరేటీకరణ తీవ్రతమైందని, ప్రభుత్వ విద్య పేదలకు అందని ద్రాక్ష లాగా మారిందని వారు పేర్కొన్నారు . స్కాలర్షిప్ల రియాంబర్స్మెంట్ రాక విద్యార్థులు ఉన్నత చదువులకు దూరం అవుతున్నారని పర్యవేక్షణ లేక విద్యావ్యవస్థ కుంటుపడుతుందని , కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే మూడు సంవత్సరాలు దాటిన విద్యాశాఖ మంత్రిని కేటాయించే పరిస్థితి లేదని వారు మండిపడ్డారు. విద్యార్థి ఉద్యమాల దిక్సూచి జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ 50 ఏండ్ల అమరత్వస్ఫూర్తితో విద్యా రంగ సమస్యలపై విద్యార్థుల హక్కులకై పోరాడాలని వారి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి ఎస్ యూ జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ కార్తీక్,సహాయ కార్యదర్శి ఫ్రిన్స్, జిల్లా కోశాధికారి సాయినాథ్ , బోధన్ డివిజన్ నాయకులు సచిన్,అనిల్,రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆటో అమ్మకాల 'పండుగ'..
అక్టోబర్‌లో 5 లక్షలు!

పండుగ సీజన్ కలిసి రావడంతో అక్టోబర్‌లో దేశీయ ప్యాసింజర్ వాహనాల హోల్‌సేల్ విక్రయాలు రికార్డు స్థాయిలో 5 లక్షల యూనిట్ల మార్కును దాటాయి. మారుతీ సుజుకీ, హ్యుందాయ్, మహీంద్రా అండ్ మహీంద్రా వంటి దిగ్గజ వాహన సంస్థలు తమ చరిత్రలోనే అత్యధిక నెలవారీ విక్రయాలను నమోదు చేశాయి. ఈ ఏడాది (2026) అక్టోబర్‌లో 5.25 లక్షల నుంచి 5.30 లక్షల మధ్య ప్యాసింజర్ వాహనాలు అమ్ముడై ఉండవచ్చని పరిశ్రమ వర్గాలు అంచనా వేస్తున్నాయి. గతేడాది ఇదే అక్టోబర్‌లో నమోదైన 4.60 లక్షల యూనిట్లతో పోలిస్తే, ఈసారి వార్షిక ప్రాతిపదికన విక్రయాల వృద్ధి 13 నుంచి 15 శాతంగా ఉంటుందని భావిస్తున్నారు. మొబిలిటీ గ్లోబల్ లైట్ వెహికల్



ప్రొడక్షన్ ఫోర్‌కాస్టింగ్ అసోసియేట్ డైరెక్టర్ గౌరవ్ వంగాళ్ మాట్లాడుతూ.. "నవంబర్ మొదటి వారంలోనే ధన్‌త్రయోదశి, దీపావళి పండుగలు ఉండటంతో.. డిమాండ్‌కు తగ్గట్లుగా వాహనాలను అందించేందుకు ఆటో కంపెనీలు అక్టోబర్‌లోనే డీలర్లకు భారీగా స్టాక్‌ను పంపాయి. దీంతో అక్టోబర్ హోల్‌సేల్స్ గణనీయంగా పెరిగాయి. అయితే, కస్టమర్లు వాహనాలను డెలివరీ తీసుకునే ప్రక్రియ ప్రధానంగా నవంబర్‌లోనే జరగనుంది. గతేడాది పండుగ సీజన్‌తో పోలిస్తే అక్టోబర్ వాహన రిజిస్ట్రేషన్లు (రిటైల్స్) కొంత తగ్గే అవకాశమున్నప్పటికీ, నవంబర్‌లో ఇవి మరింత పుంజుకుంటాయి" అని తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి ఆరు నెలల్లో దేశీయ ప్యాసింజర్ వాహనాల విక్రయాలు గత ఏడాదితో పోలిస్తే 28.3 శాతం పెరిగి 20.55 లక్షల యూనిట్లకు చేరాయి.

పొదుపే శ్రీరామరక్ష.. అప్పుల ఊబిలో పడకుండా ఉండేందుకు ఈ పొదుపు అలవాట్లు మొదలుపెట్టండి!

ఓవైపు వాతావరణ మార్పులు, మరోవైపు మిడిల్ ఈస్ట్ ఉద్రిక్తతలు.. సగటు మనిషి జీవనాన్ని సంక్షోభంలోకి నెడుతున్నాయి. మానవ తప్పిదాలతో కొన్ని, ప్రకృతి ప్రకోపాలతో మరికొన్ని.. ధరల పెరుగుదలకు, ఆదాయం తరుగుదలకు దారితీస్తున్నాయి. మరి.. ప్రస్తుత కరువును, విజృంభిస్తున్న ద్రవ్యోల్బణ పరిస్థితులను అధిగమించడం ఎలా? నిపుణులు ఏం చెప్తున్నారు? కృత్రిమ మేధస్సు (ఏఐ) అన్ని రంగాల్లో వేగంగా విస్తరిస్తున్నది. ఏఐకి పెద్దపీట వేస్తున్న కంపెనీల యాజమాన్యాలు.. మానవ శక్తిని క్రమేణా తగ్గించుకుంటున్నాయి. ఫలితంగా ఉద్యోగ కోతలు పెరుగుతున్నాయి. ఎప్పుడు ఎవరి ఉద్యోగం ఊడుతుందో తెలియని దుస్థితి నెలకొన్నదంటే ఎంతమాత్రం అతిశయోక్తి కాదు. అందుకే కొత్తగా వస్తున్న నైపుణ్యాలను యువత అందిపుచ్చుకోవాల్సిన అవసరం ఉన్నదని మెజారిటీ పర్సనల్ ఫైనాన్స్ ఎక్స్‌పర్ట్స్ అభిప్రాయపడుతున్నారు. స్కిల్ డెవలప్‌మెంట్‌తో జాబ్ సెక్యూరిటీ ఉంటుందని గుర్తుచేస్తున్నారు. ఇటీవలికాలంలో చాలామంది తమ కెరియర్ ఒడిదుడుకులతో దూరమైన ఆదాయాన్ని రుణాలతో భర్తీచేసి అవసరాలను తీర్చుకోవడం కనిపిస్తున్నది. కానీ ఈ రకమైన



వాయిదా వేసుకోవడమే మంచిది. లోన్లపై ఆధారపడి అస్సలు కొనవద్దు. పర్సనల్ లోన్లకూ దూరంగానే ఉండండి.

పండుగ సీజన్‌తో జాగ్రత్త

ప్రస్తుతం పండుగ సీజన్ నడుస్తున్నది. ఆన్‌లైన్‌లో, ఆఫ్‌లైన్‌లో ఎక్కడ చూసినా ఆఫర్లే కనిపిస్తున్నాయి. కనుక ఎదైనా కొనాలనిపిస్తే.. అది మీకు ఎంతవరకు ఉపయోగపడుతుంది అనేది ముందుగా ఆలోచించడం ఉత్తమం. లేకుంటే మీ కొనుగోళ్లు మరిన్ని వృథా ఖర్చులకు కారణం కాగలవు. ఉన్నదాంట్లో సర్దుకుపోయి.. అత్యవసరమైతే తప్ప కొత్త వాటి జోలికి వెళ్లకపోవడమే తెలివైన నిర్ణయం. అలాగే ప్రతి చిన్న అవసరం కోసం సూపర్ మార్కెట్ల వైపు పరుగులు తీయకండి. ఇంటి దగ్గర్లోని కిరాణా దుకాణాలకు వెళ్తే పొదుపుగా కావాల్సింది మాత్రమే కొనుక్కోవచ్చు. ఇక వీలుంటే ప్రజా రవాణా సదుపాయాలనే (బస్సులు, రైళ్లు, మెట్రో సర్వీసులు) వాడుకోవాలి. వర్షాభావ పరిస్థితులతో ఆహారోత్పత్తుల రేట్లు ఆకాశాన్ని తాకుతున్నాయి. ఆహారాన్ని వృథా చేయవద్దు.

చివరగా..

అమెరికా, ఇజ్రాయెల్–ఇరాన్ యుద్ధంతో మిడిల్ ఈస్ట్‌లో ఏర్పడిన ఉద్రిక్తతలు.. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరల్ని పరుగులు పెట్టిస్తున్నాయి. దాదాపు 90 శాతం చమురు దిగుమతులపైనే ఆధారపడ్డ భారత్‌లో.. పెరుగుతున్న క్రూడాయిల్ రేట్లు అనేక సవాళ్లు, ఒత్తిళ్లకు కారణమవుతున్నాయి. అధిక పెట్రోల్, డీజిల్ ధరలతో రవాణా ఖర్చులు భారమై అన్ని వస్తూత్పత్తులు ప్రియమవుతున్నాయి. దీంతో ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేసేందుకు రిజర్వ్ బ్యాంక్ వడ్డీరేట్లను పెంచుతున్నది చూస్తూనే ఉన్నాం. ఇది వ్యాపార, పారిశ్రామిక రంగాలకు నిధుల కొరతను సృష్టిస్తున్నది. అంతిమంగా దేశ ఆర్థిక ప్రగతికి బ్రేకులు పడుతున్నాయి.

బిజినెస్

దిగివచ్చిన ముడిచమురు ధరలు.. ఏకంగా వెయ్యికిపైగా పాయింట్ల లాభంతో సెన్సెక్స్..!



దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం భారీ లాభాల్లో కొనసాగుతున్నాయి. ఇరాన్, అమెరికా మధ్య యుద్ధాన్ని ముగించేందుకు చర్చలు జరుగుతున్నాయన్న వార్తలతో ముడిచమురు ధరలు దిగివచ్చాయి. దాంతో సూచీలు భారీ లాభాల్లో దూసుకుపోతున్నాయి. ఒక దశలో సెన్సెక్స్ 1000 పాయింట్లకుపైగా ఎగబాకింది. ఉదయం 11.10 గంటల సమయంలో సెన్సెక్స్ 989 పాయింట్ల లాభంతో 75,488 వద్ద ట్రేడవుతోంది. నిఫ్టీ 289 పాయింట్లు పెరిగి 23,305 వద్ద కదలాడుతున్నది. నిఫ్టీ సూచీలో రిలయన్స్, మ్యాక్స్ హెల్త్‌కేర్, టాటా స్టీల్, జియో ఫైనాన్షియల్, ఎన్‌టీపీసీ షేర్లు లాభాల్లో ఉండగా సన్ ఫార్మా, అపోలో హాస్పిటల్, ఐషర్ మోటార్స్, అదానీ పోర్ట్స్, ట్రెంట్ షేర్‌లు నష్టపోతున్నాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 94.97 వద్ద ప్రారంభమైంది. త్రైమాసిక ఫలితాల్లో రిలయన్స్ ఇండస్ట్రీస్ మెరుగైన ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. సెప్టెంబర్ త్రైమాసికంలో రూ.29,550 కోట్ల రికార్డు నికర లాభాన్ని నమోదుచేసింది. ఈ ఫలితాలు మదుపర్లను మెప్పించాయి. దాంతో రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్ 6 శాతానికిపైగా ఎగబాకింది. కంపెనీల బలమైన ఫలితాలు ప్రధాన సూచీల ర్యాలీకి కారణమయ్యాయి. మరోవైపు బ్రెంట్ క్రూడ్ ఒక బ్యారెల్‌కు 110 డాలర్లకు దిగివచ్చింది. గతవారం ఆరునెలల గరిష్ఠస్థాయి అయిన 118 డాలర్లను తాకింది. ఇప్పుడు 8 డాలర్‌లు వెనక్కి తగ్గింది.

గ్రోక్ ఏఐ ఖర్చులు భరించలేకపోతున్నా: మస్క్



ఉత్పాదకతను పెంచుకునే లక్ష్యంతో పలు కంపెనీలు ఏఐ వినియోగం వైపు మొగ్గుచూపుతున్నాయి. అయితే.. ఏఐ కారణంగా ఖర్చులు తడిసి మోపెడవుతుండడంతో.. వాటిని తగ్గించుకోవడానికి కొత్త మార్గాల ను అన్వేషిస్తున్నాయి. తాజాగా ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ సైతం దీనిపై ఆందోళన వ్యక్తం చేశారు. 'ఎక్స్' సామాజిక మాధ్యమంలోని 'గ్రోక్' ఏఐ చాట్‌బాట్‌ను నిర్వహించడానికి తన కంపెనీకి భారీ మొత్తంలో డబ్బు ఖర్చవుతోందని పేర్కొన్నారు. వచ్చే ఆదాయంతో పోలిస్తే.. ఖర్చులే ఎక్కువగా ఉన్నాయన్నారు. ఎక్స్ (శ) లోని పలువురు ప్రీమియం వినియోగదారులు.. తమ వారపు గ్రోక్ బాట్ వినియోగ కోటాలు వేగంగా అయిపోతున్నాయని కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఓ మాజీ యూజర్ స్పందిస్తూ.. గ్రోక్ బాట్ వినియోగ పరిమితులను రీసెట్ చేయాలని కోరుతూ మస్క్‌ను ట్యాగ్ చేశారు. దీనిపై స్పందిస్తూ మస్క్ పై వ్యాఖ్యలు చేశారు. సర్వర్ ఖర్చులు మరింత పెరగకుండా నిరోధించడానికి, కంపెనీ కఠినమైన వినియోగ పరిమితులను అమలు చేస్తోందని వెల్లడించారు. ఏఐపై అమెరికాకు చెందిన ప్రముఖ టెక్నాలజీ కంపెనీలు చేసిన మొత్తం అప్పు రోజురోజుకూ పెరిగిపోతోంది. ఈ కంపెనీల మొత్తం అప్పు 2026 మధ్య నాటికి దాదాపు 45 శాతం పెరిగి 578 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.54లక్షల కోట్లు)కు చేరుకున్నట్లు ఎస్‌బీఐ రీసెర్చ్ నివేదిక వెల్లడించింది. ఈ జాబితాలో ఆల్ఫాబెట్, అమెజాన్, యాపిల్, మెటా, మైక్రోసాఫ్ట్, ఎన్విడియా, టెస్లా ఉన్నాయి.

స్పోర్ట్స్

దిగ్గజ జట్లకు షాక్..
వన్డే ర్యాంకింగ్స్‌లో ఆఫ్ఘనిస్థాన్ సంచలనం

ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో ఆరో స్థానానికి చేరిన ఆఫ్ఘనిస్థాన్

తమ క్రికెట్ చరిత్రలోనే అత్యుత్తమ ర్యాంకును నమోదు

శ్రీలంక, ఇంగ్లండ్, వెస్టిండీస్ వంటి జట్లను వెనక్కి నెట్టిన వైనం

వన్డే, టీ20 ప్రపంచకప్‌లలో అద్భుత ప్రదర్శనలతో సత్తా చాటిన ఆఫ్ఘన్

ఇటీవల ఐర్లాండ్, జింబాబ్వే సిరీస్‌లలో క్లీన్‌స్వీప్‌లతో జోరు



అంతర్జాతీయ క్రికెట్‌లో ఆఫ్ఘనిస్థాన్ తన ప్రస్థానంలో మరో చారిత్రక మైలురాయిని అందుకుంది. ఐసీసీ తాజాగా ప్రకటించిన పురుషుల వన్డే ర్యాంకింగ్స్‌లో ఆరో స్థానానికి ఎగబాకింది. మాజీ ప్రపంచ ఛాంపియన్ శ్రీలంకను వెనక్కి నెట్టి, తమ క్రికెట్ చరిత్రలోనే అత్యుత్తమ ర్యాంకును నమోదు చేసింది. ఈ ఘనతతో ఆఫ్ఘనిస్థాన్.. ఇంగ్లండ్, వెస్టిండీస్, బంగ్లాదేశ్ వంటి బలమైన జట్ల కంటే మెరుగైన స్థానంలో నిలిచింది. 2009లో అంతర్జాతీయ వన్డే క్రికెట్‌లోకి అడుగుపెట్టిన ఆఫ్ఘన్ జట్టు, అనతికాలంలోనే అద్భుతమైన ప్రగతి సాధించింది. ఇప్పటివరకు 191 వన్డేలు ఆడిన ఆ జట్టు 96 మ్యాచ్ లలో విజయం సాధించి, బలమైన జట్టుగా తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంది. ముఖ్యంగా ప్రధాన టోర్నమెంట్లలో ఆఫ్ఘన్ ప్రదర్శన ప్రపంచాన్ని ఆకట్టుకుంది. భారత్ వేదికగా జరిగిన 2023 ఐసీసీ వన్డే ప్రపంచకప్‌లో పాకిస్థాన్, శ్రీలంక వంటి జట్లపై చారిత్రక విజయాలు నమోదు చేసి సంచలనం సృష్టించింది. అలాగే, ఈ ఏడాది జరిగిన టీ20 ప్రపంచకప్‌లో తొలిసారి సెమీఫైనల్స్‌కు చేరి తమ సత్తా చాటింది. ఇటీవల కాలంలో సాధించిన వరుస విజయాలు ర్యాంకింగ్స్‌లో ఆఫ్ఘన్ స్థానాన్ని మరింత మెరుగుపరిచాయి. ఐర్లాండ్ పర్యటనలో ఆతిథ్య జట్టును 4-0 తేడాతో క్లీన్‌స్వీప్ చేసింది. ఆ తర్వాత జింబాబ్వే, బంగ్లాదేశ్‌లతో జరిగిన ట్రై-సిరీస్‌లో ఒక్క ఓటమి కూడా లేకుండా అజేయంగా నిలిచింది. వన్డేలతో పాటు టీ20 ఫార్మాట్‌లోనూ ఆఫ్ఘన్ జోరు కొనసాగుతోంది. తాజాగా షార్జాలో జింబాబ్వేతో జరిగిన మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను 3-0 తేడాతో కైవసం చేసుకుంది. చివరి మ్యాచ్‌లో జింబాబ్వేను కేవలం 79 పరుగులకే ఆలౌట్ చేసింది. ఈ మ్యాచ్‌లో లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ నూర్ అహ్మద్ 13 పరుగులిచ్చి 5 వికెట్లు పడగొట్టి కెరీర్‌లోనే అత్యుత్తమ ప్రదర్శన చేశాడు. ఈ సిరీస్‌లోని రెండో టీ20లో అజ్మతుల్లా ఒమర్జాయ్ కేవలం 50 బంతుల్లో 116 పరుగులు చేయగా, తొలి మ్యాచ్‌లో కెప్టెన్ రషీద్ ఖాన్ ఆల్‌రౌండ్ ప్రదర్శనతో జట్టును గెలిపించాడు. ఈ వరుస విజయాలు, నిలకడైన ప్రదర్శనతో ఆఫ్ఘనిస్థాన్ ప్రపంచ క్రికెట్‌లో ఒక బలమైన జట్టుగా ఎదుగుతోంది.

రోహిత్ వర్సెస్ కోహ్లీ:
ఎవరు సెంచరీ చేస్తారు? పుజారా అంచనా ఇదే..!

కోహ్లీకి సెంచరీ అవకాశాలు ఎక్కువన్న పుజారా

మూడో స్థానంలో బ్యాటింగ్ కోహ్లీకి కలిసొస్తుందని వ్యాఖ్య

న్యూజిలాండ్‌లో రోహిత్ పాత్ర మారొచ్చని అంచనా

ఐదు మ్యాచ్‌ల సిరీస్ 2-2తో ముగుస్తుందని జోస్యం

న్యూజిలాండ్‌కు స్వల్ప ఆధిక్యం ఉంటుందని అభిప్రాయం



న్యూజిలాండ్‌తో జరగనున్న వన్డే సిరీస్‌లో రోహిత్ శర్మ కంటే విరాట్ కోహ్లీకి సెంచరీ చేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని భారత మాజీ క్రికెటర్ చతేశ్వర్ పుజారా అభిప్రాయపడ్డాడు. బ్యాటింగ్ ఆర్డర్‌లో కోహ్లీ మూడో స్థానంలో రావడం అతడికి ఇన్నింగ్స్‌ను నిర్మించుకునే అవకాశం కల్పిస్తుందని చెప్పాడు. అదే సమయంలో ఓపెనర్‌గా రోహిత్ పవర్‌ప్లేలో దూకుడుగా ఆడాల్సి ఉంటుందని, న్యూజిలాండ్ పిచ్‌లపై అతడి పాత్రలో మార్పు ఉండొచ్చని పేర్కొన్నాడు. జియోస్టార్‌తో మాట్లాడిన పుజారా.. "రోహిత్ సాధారణంగా పవర్‌ప్లేలో జట్టుకు మంచి ఆరంభం అందించడంపై దృష్టి పెడతాడు. న్యూజిలాండ్ పరిస్థితుల్లో అతడి పాత్ర మారవచ్చు. అయితే కోహ్లీ మూడో స్థానంలో బ్యాటింగ్‌కు వస్తాడు. ఇన్నింగ్స్‌ను నిలబెట్టి ఆడటం అతడి ఆటతీరులో కీలకం. ఈ స్థానంలో వచ్చే బ్యాటర్‌కు వన్డేల్లో సెంచరీ చేసే అవకాశం కొంత ఎక్కువగా ఉంటుంది. అందుకే రోహిత్ కంటే కోహ్లీకి శతకం చేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని భావిస్తున్నా" అని వివరించాడు. ఈ సిరీస్ హోరాహోరీగా సాగుతుందని పుజారా అంచనా వేశాడు. ఐదు మ్యాచ్‌ల సిరీస్ 2-2తో ముగుస్తుందని, వర్షం కారణంగా ఓ మ్యాచ్ రద్దయ్యే అవకాశం ఉందని పేర్కొన్నాడు. తొలి మూడు మ్యాచ్‌ల్లో ఆడే భారత జట్టు, చివరి రెండు మ్యాచ్‌ల్లో బరిలోకి దిగే జట్టు వేరుగా ఉండనుండటం న్యూజిలాండ్‌కు కొంత అనుకూలిస్తుందని అభిప్రాయపడ్డాడు. అయితే తొలి మూడు మ్యాచ్‌ల్లో భారత జట్టు మెరుగ్గా రాణిస్తుందని పుజారా విశ్వాసం వ్యక్తం చేశాడు. చివరి రెండు మ్యాచ్‌లు టీమిండియాకు కొంత సవాలుగా మారవచ్చని అన్నాడు. న్యూజిలాండ్‌లో వర్షాలు కూడా మ్యాచ్‌ల ఫలితాలపై ప్రభావం చూపవచ్చని పేర్కొన్నాడు.

న్యూజిలాండ్ వీధుల్లో సామాన్యుల్లా భారత క్రికెటర్లు..



భారత క్రికెట్ స్టార్లకు స్వదేశంలో ఉండే ఆదరణ, అభిమానం గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. వారు బయటకు వస్తే చాలు, అభిమానులు చుట్టుముడతారు. అయితే, విదేశీ పర్యటనల్లో మాత్రం వారికి పూర్తి భిన్నమైన అనుభవం ఎదురవుతుంది. తాజాగా టీమిండియా ఆటగాళ్లు రోహిత్ శర్మ, కుల్దీప్ యాదవ్ విషయంలో ఇదే జరిగింది. న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్ ప్రారంభానికి ముందు రోహిత్ శర్మ, కుల్దీప్ ఆక్లాండ్ వీధుల్లో సరదాగా షికారు చేస్తూ కనిపించారు. సాధారణ దుస్తుల్లో సెక్యూరిటీ సిబ్బందితో కలిసి మాట్లాడుకుంటూ నడుస్తున్న వీరిని స్థానికులు ఎవరూ గుర్తుపట్టినట్లు కనిపించలేదు. ఎలాంటి హడావుడి లేకుండా, పూర్తి స్వేచ్ఛగా వారు తమ సమయాన్ని ఆస్వాదించారు. ఇందుకు సంబంధించిన వీడియో ఒకటి ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ వీడియో చూసిన అభిమానులు.. విదేశాల్లో భారత క్రికెటర్లకు లభించే ప్రశాంతత, వ్యక్తిగత స్వేచ్ఛపై చర్చించుకుంటున్నారు. కాగా, ఐదు మ్యాచ్‌ల వన్డే సిరీస్ కోసం రోహిత్ శర్మ గత వారమే న్యూజిలాండ్ చేరుకున్నాడు. ఇక కుల్దీప్ యాదవ్ ఇప్పటికే అక్కడ ముగిసిన టీ20 సిరీస్‌లో జట్టులో ఉన్నప్పటికీ, ఆడే అవకాశం రాలేదు. కనీసం వన్డే సిరీస్‌లోనైనా తుది జట్టులో చోటు దక్కించుకోవాలని ఆశిస్తున్నాడు.

తొలి వారాంతంలోనే రూ.75 కోట్ల వసూళ్లు.. వెంకటేశ్ 'ఆదర్శ కుటుంబం' బ్లాక్‌బస్టర్ !

విక్టరీ వెంకటేశ్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో వచ్చిన 'ఆదర్శ కుటుంబం' బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లతో దూసుకెళ్తోంది. విడుదలైన తొలి వారాంతంలోనే ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ.75 కోట్ల గ్రాస్ వసూళ్లను సాధించినట్లు చిత్ర నిర్మాణ సంస్థ అధికారికంగా ప్రకటించింది. ఈ సందర్భంగా చిత్ర బృందం 'బ్లాక్‌బస్టర్' అంటూ ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేసింది. దీంతో వెంకటేశ్ అభిమానులు, చిత్ర బృందం ఈ విజయాన్ని ఆనందంగా జరుపుకుంటున్నారు. చాలా కాలం తర్వాత వెంకటేశ్, త్రివిక్రమ్ కలిసి పనిచేయడంతో ఈ సినిమాపై మొదటి నుంచే ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. కుటుంబ ప్రేక్షకులను ఆకట్టుకునే కథాంశంతో రూపొందిన ఈ చిత్రంలో వెంకటేశ్‌కు జోడీగా శ్రీనిధి శెట్టి నటించారు. నివేదా పేతురాజ్, రావు రమేశ్, బ్రహ్మాజీ తదితరులు కీలక పాత్రల్లో కనిపించారు. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మించింది. సినిమా విడుదలైనప్పటి నుంచి ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభిస్తోందని చిత్ర బృందం ప్రకటించింది. తొలి వారాంతానికే ప్రపంచవ్యాప్తంగా రూ.75 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించడం సినిమాకు లభిస్తున్న ఆదరణను తెలియజేస్తోంది. ఈ విజయాన్ని పురస్కరించుకుని నిర్మాతలు ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేశారు. అందులో 'బ్లాక్‌బస్టర్' అని ప్రకటిస్తూ వసూళ్ల వివరాలను వెల్లడించారు. విదేశీ మార్కెట్‌లోనూ 'ఆదర్శ కుటుంబం'కు మంచి స్పందన లభిస్తోంది. ముఖ్యంగా అమెరికాలో ఈ సినిమా ఇప్పటికే 10 లక్షల డాలర్లకు పైగా వసూళ్లు సాధించింది. మరోవైపు దేశీయంగా ప్రముఖ టికెట్ బుకింగ్ వేదిక బుక్‌మైషోలోనే 10 లక్షలకు పైగా టికెట్లు అమ్ముడైనట్లు చిత్ర బృందం పేర్కొంది. ఈ లెక్కలు సినిమాకు ప్రేక్షకుల నుంచి లభిస్తున్న ఆదరణను తెలియజేస్తున్నాయి. తొలి వారాంతంలో మంచి వసూళ్లు సాధించినప్పటికీ, సోమవారం నుంచి సినిమా వసూళ్లు ఎలా ఉంటాయన్నది ఆసక్తికరంగా మారింది. సాధారణంగా వీకెండ్ హాలీడేస్‌లో థియేటర్లకు వచ్చే ప్రేక్షకుల సంఖ్య ఎక్కువగా ఉంటుంది. అయితే వీక్ డేస్‌లోను అదే స్థాయిలో ప్రేక్షకులను ఆకర్షించగలిగితే సినిమా వసూళ్లు మరింత పెరిగే అవకాశం ఉంటుంది. కుటుంబ ప్రేక్షకులను లక్ష్యంగా చేసుకుని రూపొందిన ఈ చిత్రానికి వచ్చే రోజుల్లో ఎలాంటి ఆదరణ లభిస్తుందో చూడాలి. తొలి వారాంతంలో రూ.75 కోట్ల మార్కును అందుకున్న 'ఆదర్శ కుటుంబం' వసూళ్లు మరింత పెరిగి కొత్త రికార్డులు సృష్టిస్తాయా? అనేది ఇప్పుడు సినీ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది.



ప్రేమలో దారుణంగా మోసపోయా, డిప్రెషన్‌లోకి వెళ్లా.. జీవితంలోని చేదు అనుభవాన్ని బయటపెట్టిన రెజీనా!



గ్లామరస్ పాత్రలకే పరిమితం కాకుండా, విభిన్నమైన కథలు, పాత్రలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి రెజీనా కసాండ్రా. కథానాయికగా మాత్రమే కాకుండా ప్రతినాయిక ఛాయలున్న పాత్రల్లోనూ నటిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు. ప్రస్తుతం నయనతార ప్రధాన పాత్రలో తెరకెక్కిన 'మూకుత్తి అమ్మన్ 2' సినిమాలో కీలకమైన ప్రతికూల ఛాయలున్న పాత్రలో కనిపించనున్నారు. తెలుగులో ఈ చిత్రం 'మహాశక్తి' పేరుతో విడుదల కానుంది. ఈ సినిమా ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్న రెజీనా తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన కొన్ని ఆసక్తికర విషయాలను వెల్లడించారు. గతంలో ప్రేమలో ఎదురైన చేదు అనుభవం తనను ఎంతగా కుంగదీసిందో వివరించారు. తన గత ప్రేమ బంధం గురించి మాట్లాడుతూ.. 2020లో తన జీవితంలో ఊహించని సంఘటన చోటుచేసుకుందని రెజీనా వెల్లడించారు. ప్రేమ బంధం అర్ధాంతరంగా ముగియడంతో పాటు, ఆ సంబంధంలో తాను తీవ్రంగా మోసపోయానని చెప్పారు. ఆ పరిణామం తనపై తీవ్ర మానసిక ప్రభావం చూపిందని, కొంతకాలం డిప్రెషన్‌తో బాధపడ్డానని తెలిపారు. ఆ బాధ నుంచి బయటపడటానికి చాలా సమయం పట్టిందని, ఆ అనుభవం తర్వాత కొంతకాలం ఎలాంటి కొత్త ప్రేమ బంధంలోకి వెళ్లకూడదని నిర్ణయించుకున్నానని రెజీనా పేర్కొన్నారు. ఆ సమయంలో ఎదురైన మానసిక సంఘర్షణ తన జీవితాన్ని మరో కోణంలో ఆలోచించేలా చేసిందని వివరించారు. కష్టకాలం నుంచి బయటపడటానికి తనకు తానే సమయం కేటాయించుకోవడం ఎంతో ఉపయోగపడిందని రెజీనా చెప్పారు. ఇతరుల నుంచి ప్రేమ, ఆదరణ, ఓదార్పు ఆశించే ముందు మనల్ని మనం ప్రేమించుకోవడం నేర్చుకోవాలని సూచించారు. ప్రేమలో ఎదురైన వైఫల్యాలే కాకుండా, చాలామంది యువతులు జీవితంలో ఏదో ఒక దశలో లైంగిక వేధింపులు, ఇతర చేదు అనుభవాలను ఎదుర్కొంటున్నారని ఆమె అభిప్రాయపడ్డారు. తన స్నేహితులతో మాట్లాడినప్పుడు ఇలాంటి సమస్యలు ఎంత విస్తృతంగా ఉన్నాయో అర్థమైందని తెలిపారు. ఇలాంటి ఘటనలు ఎదురైనప్పుడు బాధితులు తమనే తాము నిందించుకోవద్దని రెజీనా సూచించారు. 'నాకే ఎందుకు ఇలా జరిగింది?' అని ఆత్మన్యూనతకు గురికాకుండా, జరిగిన విషయాలను మనసులో దాచుకోకుండా నమ్మకమైన వారితో పంచుకోవాలని చెప్పారు. ధైర్యంగా తమ బాధను బయటపెట్టినప్పుడే ఆ చేదు అనుభవాల నుంచి బయటపడే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

రామ్ చరణ్ 'ఆర్‌సీ 17'పై మరో ప్రచారం.. గుజరాతీ బ్లాక్‌బస్టర్ రీమేక్ అంటూ టాక్స్..!

మెగా పవర్‌స్టార్ రామ్ చరణ్, క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ కాంబినేషన్‌లో తెరకెక్కనున్న సినిమాపై రోజుకో ఆసక్తికరమైన వార్త తెరపైకి వస్తోంది. 'రంగస్థలం' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత వీరిద్దరి కలయికలో వస్తున్న చిత్రం కావడంతో అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించిన పూజా కార్యక్రమాలు పూర్తికాగా, విడుదలైన ప్రీ లుక్ పోస్టర్ మరింత ఆసక్తిని పెంచింది. అయితే తాజాగా ఈ సినిమా కథపై మరో ప్రచారం మొదలైంది. గుజరాతీలో సంచలనం సృష్టించిన 'లాలో' చిత్రానికి ఇది రీమేక్ అంటూ వార్తలు వైరల్ అయ్యాయి. కానీ ఈ ప్రచారంలో ఎలాంటి నిజం లేదని తెలుస్తోంది. 'ఆర్‌సీ 17' ప్రీ లుక్ పోస్టర్ విడుదలైనప్పటి నుంచి సినిమా కథపై రకరకాల ఊహాగానాలు వినిపిస్తున్నాయి. పోస్టర్‌లో ఉపయోగించిన రంగులు, చిత్రీకరణ శైలి నేపథ్యంలో ఈ సినిమాలో పౌరాణిక అంశాలు ఉండబోతున్నాయని కొందరు అభిప్రాయపడుతున్నారు. అంతేకాకుండా రామ్ చరణ్ శ్రీకృష్ణుడి పాత్రలో కనిపించనున్నారనే ప్రచారం కూడా సాగుతోంది. అయితే ఈ విషయాలపై చిత్ర బృందం నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. ఇదిలా ఉండగా, గుజరాతీలో విడుదలై విజయం సాధించిన 'లాలో' (2025) సినిమాను తెలుగులో రామ్ చరణ్‌తో రీమేక్ చేయబోతున్నారంటూ వార్తలు వచ్చాయి. ఆ తర్వాత ఈ ప్రాజెక్టే సుకుమార్ దర్శకత్వంలో రూపొందుతున్న 'ఆర్‌సీ 17' అని ప్రచారం మొదలైంది. దీంతో అభిమానుల్లోనూ ఆసక్తి పెరిగింది. అయితే ఈ రెండు సినిమాలకు ఎలాంటి సంబంధం లేదని తెలుస్తోంది. సుకుమార్ 2024 మార్చిలోనే రామ్ చరణ్‌తో తన తదుపరి సినిమాను ప్రకటించారు. అప్పటి నుంచే ఈ చిత్ర కథపై ఆయన పని చేస్తున్నారు. 'లాలో' విడుదలకు ముందే 'ఆర్‌సీ 17' కథలోని కీలక భాగాన్ని సుకుమార్ సిద్ధం చేసినట్లు సమాచారం. అందువల్ల ఈ సినిమా గుజరాతీ చిత్రానికి రీమేక్ అనే ప్రచారానికి ఆధారం లేదని స్పష్టమవుతోంది. మరోవైపు 'లాలో' చిత్రాన్ని తెలుగులో రీమేక్ చేయబోతున్నారనే వార్తలు కూడా వినిపించాయి. అయితే ఆ రీమేక్‌లో రామ్ చరణ్ నటించడం లేదని, మరో హీరో ప్రధాన పాత్ర పోషించే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. దీంతో 'ఆర్‌సీ 17'ను 'లాలో' రీమేక్‌గా పేర్కొంటూ వస్తున్న వార్తలకు తెరపడినట్లయింది.



Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967